మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి



నవతెలంగాణ-కోహెడ

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో కేంద్ర ప్రభుత్వ ఎస్ఎఫ్ఏసీ సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలన్నారు. సభ్యులకు సంఘం పనితీరు వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ ఉత్పత్తులకై మార్కెటింగ్ సౌకర్యం,నాణ్యమైన విత్తనాలు ఎరువుల వంటి సదుపాయాలు కల్పించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధులు మూగ జయశ్రీ, ఐత రమ, నారదాసు ఈశ్వర్, సుమలత, భవాని, తిరుపతి, మండల సమాఖ్య అధ్యక్షుడు బిక్షపతి, ఆయా గ్రామాల మత్స్యకార సంఘ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 23 డిసెంబర్ 2023 | www.navatelangana.com

మగ్గం వర్క్ శిక్షణ ఎంతో ఉపయోగకరం



నవతెలంగాణ-తొగుట

మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్(ఎల్డీఎం) సత్యజిత్ అన్నారు. శుక్రవారం నాబార్డ్ సహకారంతో, ఐఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఘనపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మగ్గం వర్క్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. శిక్షణ తీసుకుంటున్న ఎస్హెచ్జి మహి ళలతో మాట్లాడారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కొండ్ర రాజలిం గం, ట్రైనర్ రజిత, మహిళలు పాల్గొన్నారు.

పేదలకు సాయం చేసిన ట్రస్టు



నవ తెలంగాణ -గజ్వేల్

తలకొక్కుల చంద్రకళ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ టీ.లక్ష్మణ్ చేతుల మీదుగా 120 మంది పేదలకు స్టీల్ బకెట్లు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ టి లక్ష్మణ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మా ట్రస్ట్ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు చేశామని, ఇంకా రాబోయే రోజుల్లో విస్తృత సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి టీ.దుర్గాప్రసాద్ కార్యదర్శి తలకొక్కుల మధుసూదన్ ట్రస్ట్ సభ్యులు తలకొక్కుల భాగ్యలక్ష్మి (16వ వార్డ్ కౌన్సిలర్)స్వరూప శ్రీలత ఆడెపు వెంకటలక్ష్మి కృష్ణ మూర్తి, సరోజినీ దేవి అంబటి రాంప్రసాద్ టీ.మనీకాంత్ డాక్టర్ కృష్ణకాంత్ సతీష్ గజ్వేల్ మార్కండేయ దేవాలయ ప్రతినిధులు దేవులపల్లి రాజారామ్ మాదాసు జగదీశ్వర్ దొంతుల ప్రభాకర్ గారలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లాధ్యక్షుడి నియామకం



నవతెలంగాణ-బెజ్జంకి

జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లాధ్యక్షుడిగా మండల పరిధిలోని వడ్లూర్ గ్రామానికి చెందిన జెల్లా చంద్రయ్యను నియమించినట్టు రాష్ట్రాధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సత్యార్జునా గార్డెన్‌లో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్రాధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య హాజరై చంద్రయ్యకు నియమాకపత్రమందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాండ్ల సంతోష్,మండలాధ్యక్షుడిగా ఎల్కంటి తిరుపతి రెడ్డిని నియమించినట్టు భద్రయ్య తెలిపారు.

పనులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి



నవతెలంగాణ-తొగుట

ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో తమ పనులు నిర్వహించాలని మధుసూధానా నంద సరస్వతి స్వామి జీ భక్తులకు సూచించారు. శుక్రవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో 108 జంటలతో సత్యనారాయణస్వామి వ్రతం గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న దంపతులకు, గ్రామస్తులకు దైవ సందేశం వినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి,భక్త బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లోని పాఠశాలల్లో గణితశాస్త్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయం, గీత ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గణితశాస్త్ర సిద్ధాంతాలపై ప్రయోగ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అయన చిత్రపటానికి భోదన సిబ్బంది పూల మాలలు వేసి నివాళులర్పించారు. గణితశాస్త్ర పితమహుడిగా పేరు ప్రఖ్యాతి గాంచిన శ్రీనివాస రామానుజం జన్మదినాన్ని గణితశాస్త్ర దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమని ఆదర్శ విద్యాలయ హెచ్ఎం హర్జీత్‌కౌర్ అన్నారు.

సీఐకి పుట్టినరోజు శుభాకాంక్షలు



నవతెలంగాణ-తొగుట

తొగుట సీఐ కమలాకర్‌కు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడికే స్వామి యాదవ్ శుక్రవారం శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేసి..
పట్టాభూమి సర్వే నెంబర్తో విక్రయిస్తున్న మోసగాడు

చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ జయచంద్రారెడ్డికి వినతి



నవతెలంగాణ- చేగుంట

ఓ వ్యక్తి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి తన పట్టా సర్వే నెంబరు వేసి మరో వ్యక్తికి విక్రయిస్తున్న ఘరానా మోసగాడిపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ శుక్రవారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డికి వడ్ల మాధవచారి తమ్ముడు వడ్ల రమేష్ అందజేశారు. చేగుంట మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన 375 సర్వేనెంబర్ పట్టాదారుడు షేర్‌పల్లి రమేష్, ఇతను పక్కనే ఉన్న అసైన్మెంట్ భూమిని సర్వేనెంబర్ 104/1 భూమిని ఆక్రమించుకొని కబ్జా చేసుకున్నాడు. తనకు డబ్బులు అత్యవసరమని కొనుగోలుదార్ల వద్ద డబ్బులు తీసుకొని ప్రభుత్వ భూమికి తన సొంత సర్వేనంబరు 375 వేసి విక్రయిస్తున్నాడు. చేగుంట పట్టణానికి చెందిన వడ్ల మాధవచారి అతని వద్ద పట్ట భూమి అనుకోని 2021 సంవత్సరంలో ఏడు లక్షల రూపాయలకు అగ్రిమెంట్ చేసుకుని డబ్బులు ఇచ్చినానని, తనకు అమ్మడమే కాక, ఇదే మండలం వడియారం గ్రామానికి చెందిన బోల్లి సూర్య ప్రకాష్‌కు సర్వేనెంబర్ 375 వేసి అతనికి కూడా విక్రయించాడని, ఇదే సర్వే నెంబర్‌తో విక్రయించాడని, తమను కూడా స్లాట్ బుక్ చేసిన తర్వాత విషయం తెలియడంతో షేర్‌పల్లి రమేష్ చేతిలో మోసపోయానని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కావద్దని, ఈ ఘరానా మోసానికి పాల్పడుతున్న షేర్‌పల్లి రమేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ రాయపోల్

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. జాతీయ గణిత దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత పితామహుడు రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామానుజన్ చిన్నతనంలోనే గణితంలో అనేక మెలకువలు నేర్చుకుని పైతరగతి విద్యార్థులకు గణిత పాఠాలు బోధించారని గుర్తు చేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ల్యాబ్, సైన్స్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్ లను ప్రారంభించారు. విద్యార్థుల చేత తయారు చేయబడిన గణిత ప్రదర్శనలు, రంగవల్లులు తిలకించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి బహుమతులు అందజేశారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి నర్సమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, ఎంఎస్ఓ సత్యనారాయణ రెడ్డి,గ్రామ సర్పంచ్ ప్రవీణ్, ఎస్ఎంసి చైర్మన్ స్వామి గౌడ్ పాల్గొన్నారు.

కూరగాయలు





- కూరగాయల ధరలు పైపైకి • వెలవెలబోతున్న వారాంతపు సంతలు

నవతెలంగాణ జహీరాబాద్

చెడుగంతవానల కారణంగా కూరగాయ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో కూరగాయల ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో కొనుగోలుదారులు లేక వారంతపు సంతలు వెలవెలబోతున్నాయి. వారంతపు సంతలలో గ్రామీణ ప్రాంత రైతులు తమ పొలాల్లో పండిన కూరగాయలు, పండ్లు విక్రయించుకుంటారు. నెల రోజుల క్రితం మూడు రోజులపాటు తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురవడంతో కూరగాయలకు చీడపీడల బెడద పట్టుకుంది. అనుకున్న స్థాయిలో దిగుమతి రాకపోవడంతో మార్కెట్లలో విక్రయించేందుకు కూరగాయలు లభించడం లేదని వ్యాపారవేత్తలు పేర్కొంటున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే టమాటా రూ.30 నుంచి రూ.40లకు కిలో పలకడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల ఇబ్బంది పడుతున్నారు. కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోవడంతో కనీసం ఒకపూట భోజనం చేయలేని దుస్థితి నెలకొంటోందని కార్మికులు వాపోతున్నారు.



ధరలు ఇలా..

టమాటా కిలో రూ.42 నుంచి రూ.50, గోరుచిక్కుడు కిలో రూ.80, గోబీపువ్వు కిలో రూ.60, గోబీ ఆకు కిలో రూ.40, మెంతెంకూర కిలో రూ.100, బెండకాయ కిలో రూ.80, వంకాయలు కిలో రూ.80 నుంచి రూ.90, బిన్నీస్ కిలో రూ.120, పచ్చిమిర్చి కిలో రూ.80, కొత్తిమీర కిలో రూ.80, పుదీనా కట్ట రూ.పది, మునగకాయ ఒకటి రూ.15, ఉల్లిగడ్డ కిలో రూ.30 నుంచి రూ.50, అనపకాయ కిలో రూ.50, దొండకాయ కిలో రూ.80, పాలకూర కట్ట రూ.20, శనగకూర కిలో రూ.200, అల్లం కిలో రూ.150, వెల్లుల్లి కిలో రూ.300, చింతకాయ పచ్చిది కిలో రూ.100, బీరకాయ కిలో రూ.80, కాకరకాయ కిలో రూ.100 పలుకుతోంది.

కూరగాయలు సగం అమ్మడం లేదు

అంగడికి తీసుకొచ్చిన కూరగాయలు సగం కూడా అమ్మడం లేదు. పొలంలో పండించిన పాలకూర తీసుకువచ్చి మార్కెట్లో రూ.15 నుంచి రూ.20 కట్ట విక్రయిస్తే ఎవ్వరూ కొనుగోలు చేయడం లేదు.

- నర్సింలు

మండుతున్న కూరగాయలు

కూరగాయల ధరలు మండిపోవడంతో సంతకు వెళ్లడానికి భయమేస్తోంది. ప్రస్తుతం రేట్లు పెరగడంతో వెయ్యి రూపాయలు తీసుకొని సంతకు వచ్చినా మూడు రోజులకు సరిపడా రావడం లేదు.

- చంద్రమ్మ

భయమేస్తోంది

ధరలు పెరిగిపోవడంతో కొనుగోలుదారులు రాక వస్తువులు సగం కూడా అమ్ముడు పోవడం లేదు. ఆలుగడ్డ పంట కొత్తగా వచ్చినప్పుడు కిలో రూ.పది పలుకుతుంది. ప్రస్తుతం కిలో రూ.20 పలకడంతో ఎవరూ వాటిని కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు

- సుకుర్‌మియా, వ్యాపారి

గీతంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నవతెలంగాణ పటాన్‌చెరు



గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌ని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, గణిత నమూనా ప్రదర్శన, గణిత క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగం పూర్వ ప్రొఫెసర్ కె.సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారతీయ గణిత శాస్త్రవేత్త 136వ జయంతిని పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్ జీవితం, ఆయన సేవలను స్మరించుకున్నారు. పేద కుటుంబంలో పుట్టినా తనకు ఇష్టమైన లెక్కల్లో పట్టుసాధించి, ఆంగ్లేయుల ప్రశంసలు పొందడం వరకు ఆయన వివరించారు. పది, పన్నెండో తరగతులలో అనుత్తీర్ణుడై, లెక్కలపై ఉన్న మక్కువ ద్వారా బీఏ పట్టానే కాకుండా రాయల్ అకాడమీ ఫెలోషిప్ సాధించినట్టు చెప్పారు. ప్రొబబిలిస్టిక్ నంబర్ థియరీ, కొన్ని అంకగణిత విధులపై ఆయన రాసిన సంచలనాత్మక పత్రాలు, రామానుజన్ విజయాలను వివరించారు. లెక్కల్లో కొన్ని సరదా వాస్తవాల గురించి గీతం సీఎస్ఈ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్, గణిత శాస్త్ర రంగానికి రామానుజన్ సేవల గురించి గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ స్మరించుకున్నారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కృష్ణ, వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ మోతహర్ రెజా, సీనియర్ ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు, డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠ్యాంశాల మార్పుపై కార్యశాల

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం 'మారుతున్న ప్రపంచానికి రూపాంతరం' పేరిట పాఠ్యాంశాల మార్పుపై ఒకరోజు కార్యశాల నిర్వహించారు. అభివృద్ధి చెందిన వాతావరణానికి అనుగుణంగా సిలబస్లో మార్పు చేర్పులు చేపట్టే లక్ష్యంతో ఏర్పాటు చేశారు. గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి ఆధ్వర్యంలో వర్క్షాప్లో ప్రఖ్యాత విద్యా సంస్థల నిపుణులు పాల్గొన్నారు. ఐఐటీ హైదరాబాద్కు చెందిన ప్రొఫెసర్ వి.శివరామకృష్ణ, ప్రొఫెసర్ వాస్కర్ సర్కార్, ఐఈఈ మాజీ చైర్మన్ డాక్టర్ బ్రహ్మారెడ్డి, ఎన్ఐటీ సూరత్కల్కు చెందిన ప్రొఫెసర్ పి.శ్రీహరి, వరంగల్ లోని ఎన్ఐటీకి చెందిన ప్రొఫెసర్ ఎస్. విశ్వనాథం, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఎ.నిర్మలాదేవి, ప్రొఫెసర్ జి.యేసురత్నం రిసోర్సు పర్సన్లుగా పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలను చేశారు. పరిశ్రమలో మారుతున్న డిమాండ్కు అనుగుణంగా పాఠ్యాంశాలను మార్పును సూచించారు. గీతం ఈఈసీఈ విభాగానికి చెందిన అధ్యాపకుల సూచనలతో కొత్త సిలబస్ రూపకల్పనకు సాయపడ్డారు. విద్యాపరమైన పురోగతిలో ముందంజలో ఉండడానికి, సమాజ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను తీర్చిదిద్దడంలో గీతం నిబద్ధతను ఈ కార్యశాల ప్రతిబింబించింది.

ఎంపీగా పోటీ చేసేందుకు గాలికి అవకాశం దక్కేనా?

- రాజకీయంగా నష్టపోతున్న గాలి అనిల్‌కుమార్
- టీఆర్ఎస్ ఎంపీగా పోటీ చేసేందుకు బీఆర్ఎస్‌లో నలుగురి పేర్లు

నవ తెలంగాణ నర్సాపూర్



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు గాలి అనిల్‌కుమార్‌కు అవకాశం దక్కేనా అని నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు చర్చించుకుంటున్నారు. గాలి అనిల్‌కుమార్‌కు రాజకీయంగా నాటి నుంచి నష్టం జరుగుతోందని పేర్కొంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో గాలి అనిల్‌కుమార్ అప్పట్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎంతగానో పని చేశారని అంటున్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన 2014 ఎన్నికల కంటే ముందు గాలి అనిల్‌కుమార్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే గాలి అనిల్‌కుమార్ అప్పట్లో రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవి దక్కేదని అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం గాలి అనిల్‌కుమార్ మెదక్ పార్లమెంటు ఇన్చార్జిగా వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీని మెదక్ పార్లమెంటు పరిధిలో బలోపేతం చేస్తూ వచ్చారు. 2018లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓటమి చెందారు. ఓటమితో దిగులు చెందకుండా అప్పటి నుంచి నర్సాపూర్ నియోజకవర్గంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు టికెట్ కోసం చివరి వరకు గట్టిగా ప్రయత్నించారు. టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కాంగ్రెస్ అధిష్టానం ఒత్తిడి మేరకు నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. అనంతరం మనస్థాపానికిలోనైన గాలి అనిల్‌కుమార్ మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపుమేరకు టీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి గెలుపు కోసం ఆయన ఎంతో కృషి చేశారు. గాలి అనిల్‌కుమార్‌కు మాత్రం రాజకీయంగా భారీ నష్టం జరుగుతోందని చర్చించుకుంటున్నారు. మొదట్లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. అప్పట్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో ఆయన రాజకీయంగా నష్టం జరిగింది. బీఆర్ఎస్‌లోనే ఉంటే రాష్ట్రస్థాయిలో అప్పట్లో నామినేటెడ్ పదవి వచ్చేదని అనుకుంటున్నారు. రెండోసారి సైతం ఆయనకు రాజకీయంగా మరోసారి నష్టం జరిగింది. ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాజకీయంగా మరోసారి నష్టం జరిగిందని అంటున్నారు. కాంగ్రెస్‌లోనే ఉంటే ప్రస్తుతం గాలి అనిల్‌కుమార్‌కు రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవి దక్కేదని అనుకుంటున్నారు. త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో గాలి అనిల్‌కుమార్‌కు మెదక్ స్థానం నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీ చేసేందుకు అవకాశం దక్కనుందా? లేదా? చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ తరఫున ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు గాలి అనిల్ కుమార్‌కు గట్టిగా హామీ ఇవ్వడంతోనే కాంగ్రెస్‌ను వీడినట్లు సమాచారం. వచ్చే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు మాజీ సీఎం కేసీఆర్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గాలి అనిల్‌కుమార్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నలుగురిలో ఎంపీగా పోటీ చేసేందుకు ఎవరికి అవకాశం దక్కనుందో వేచి చూడాలి.

కళలకు కానాచి మన సిద్దిపేట



నవ తెలంగాణ - సిద్దిపేట

కళలకు కానాచి మన సిద్దిపేట అని, జాతి స్థాయిలో సిద్దిపేటకు గుర్తింపు వచ్చే విధంగా యువత ప్రదర్శనలు ఉండాలని యువజన సంక్షేమ, క్రీడల శాఖ అధికారి జొన్నల నాగేందర్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శాద సత్యనారాయణ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన ఉత్సవాలు ఘనంగా విపంచిలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం అత్యధిక యువ జనాభా కలిగిన దేశం అని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో యువత యొక్క పాత్ర అమోఘమైందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతి యువకులు చేసిన పోరాట ఫలితమే ఈరోజు మనం స్వరాష్ట్రంలో జీవనాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు . ముఖ్యంగా మన తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతి ఒక్కరు తప్పకుండా ఆచరిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతలో ఉన్న శక్తిని వెలికి తీయడానికి ఇలాంటి యువజన ఉత్సవాలు చాలా ఉపయోగపడతాయి అన్నారు. మరొక ప్రత్యేక అతిథిగా హాజరైన జాతీయ యువజన అవార్డు గ్రహీత జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక నూతన యువజన పాలసీ నీ మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఎంపికైన ఎనిమిది విభాగాల వారిని రాష్ట్ర స్థాయిలో జరుగు యువజనోత్సవలకు పంపటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర అకౌంటెంట్ కిరణ్ కుమార్, యువజన అవార్డు గ్రహీతలు సుభాష్ చంద్రబోస్, అధికం రాజు , న్యాయ నిర్ణేతలు బాలకిషన్ , మహేందర్, ముక్కపల్లి శ్రీనివాస్, స్వామి, కన్నా, , యువజన సంక్షేమ శాఖ సిబ్బంది శ్రీనివాస్ గౌడ్, నాగార్జునా, ప్రవీణ్, జైన్ విజయ్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువతీ యువకులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో పటాన్‌చెరు ఆదర్శం

- అందరి కృషితోనే విజయం సాధించాం • ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయను
- ప్రభుత్వంలో లేకున్నా ప్రగతి పథంలో ముందుకెళ్తాం • శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ పటాన్చెరు

పటాన్చెరు నియోజకవర్గం నుంచి మూడోసారి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు, పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు రుణపడి ఉంటామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కృతజ్ఞత సభకు ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని, టీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికి పట్టంకట్టి మూడోసారి హ్యాట్రిక్ విజయం అందించారని అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ జెండా విజయానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం గాలి అనిల్‌కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సమావేశంలో మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, శంకర్ యాదవ్, సపాన దేవ్, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు లలిత సోమిరెడ్డి, పాండురంగారెడ్డి, రోజా బాల్ రెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

క్రిస్మస్‌ను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నం

- క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

క్రిస్మస్‌ను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. క్రిస్మస్, రంజాన్, బతుకమ్మ పండుగకు దుస్తులు అందజేశామని తెలిపారు. కొండ భూదేవి గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని కేక్ కట్ చేశారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి రాగాద్వేషాలు లేకుండా ప్రజలందరూ కలిసి మెలిసి పండుగలను నిర్వహించుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో చర్చిల నిర్మాణానికి సహాయం చేశానని గుర్తు చేశారు. సిద్దిపేటలో క్రైస్తవ భవనం నిర్మించుకున్నామని తెలిపారు. అనంతరం క్రిస్మస్ కానుకలను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, తాసిల్దార్ దిలీప్ నాయక్, పాస్టర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
2
సంగారెడ్డి
శనివారం | 23 డిసెంబర్ 2023 | www.navatelangana.com

వివాహ వేడుకల్లో పాల్గొన్న చింతా సాయినాథ్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం పాత బస్టాండ్ సినిమా రోడ్డులోని వైఎంఆర్ గార్డెన్స్‌లో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు లక్దారం మాణిక్ ప్రభు కూతురు సింధు ప్రియా, వినయ్ కుమార్‌ల వివాహం శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు, బీఆర్ఎస్ యువ నాయకులు చింతా సాయినాథ్ పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర అంజయ్య అనిల్, చీమలదరి శేఖర్, సాయినాథ్, నాయి బ్రాహ్మణ యువత అధ్యక్షుడు చరణ్ కుమార్, రాము, శ్రీశైలం, ఆంజనేయులు, చక్రాల శీను తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు ఎగ్గొట్టే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా.. ఎగ్గొట్టే కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత పుల్లగూర్ల లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. బొల్లారం పారిశ్రామికవాడలోని వివిధ పరిశ్రమల్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగైదు రోజులు పని చేసిన కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు కార్మికులను శ్రమదోపిడికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి కాంట్రాక్టర్ల ఆగడాలు చూస్తూ ఊరుకోబోమని ఈ విషయం పై కార్మిక శాఖ అధికారులకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు వేతనాలు ఎగ్గొట్టే కాంట్రాక్టర్ల పై కఠిన చర్యలు చర్యలు తీసుకోవాలనికోరారు.



గులాబి శ్రేణులకు జీఎంఆర్ దిశా నిర్దేశం

నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు నియోజకవర్గంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభకు జిన్నారం మండలం నుంచి భారీ స్థాయిలో బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, శ్రేయస్సు, రాబోయే పార్లమెంట్ ఎన్నికల అంశాలతో పాటుగా అన్ని స్థాయిల్లో పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే జీఎంఆర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, గడ్డపోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశంచారి, జిన్నారం మండల్ మాజీ జెడ్పిటిసి కొలను బాల్ రెడ్డి, బొల్లారం చంద్రారెడ్డి, మాదారం సురేందర్ గౌడ్, జిన్నారం గ్రామపంచాయతీ సర్పంచ్ అంతి రెడ్డి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, కాజిపల్లి సర్పంచ్ చిట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గురుకులల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-కల్హేర్

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని స్థానిక గిరిజన, సాంఘిక, వెనకబడిన తరగతుల, జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 2024 - 2025 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు సిర్గాపూర్ స్థానిక గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలాదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఐదో తరగతిలో చేరడానికి 2024 జనవరి 6 తేదీ లోగా ఆన్లైన్లో అప్లై దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 2024 ఫిబ్రవరి 11వ తేదీన విద్యార్థులకు (ఎంట్రన్స్) ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూపాయలు 1,50,000, పట్టణ ప్రాంతం వారికి 2,00,000 రెండు లక్షలు రూపాయలు మించి ఉండొద్దన్నారు.

కల్తీ కల్లు దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

పొద్దంత కాయకష్టం చేసి.. ఆ అలసటను మర్చిపోవడానికి సాయంత్రం కల్లు తాగుతుంటామని.. ప్రస్తుతం కొందరు ఆ కల్లును కూడా కల్తీ చేసి తమ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మంబాపూర్ గ్రామానికి చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ కల్లు వల్ల ప్రజలు బానిసలుగా మారి పనులకు కూడా వెళ్లలేని దుస్థితి నెలకొంటున్నదని వాపోయారు. కొన్ని కాంపౌండ్‌లలో మత్తు పదార్థాలతో కల్తీ కల్లును తయారు చేస్తుండడంతో.. యువత కూడా బానిసలుగా మారి వారి విలువైన జీవితాన్ని దుర్భరం చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. మంబాపూర్‌తోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న కల్లు కాంపౌండ్‌లను వెంటనే తనిఖీ చేయాలన్నారు. కల్తీ కల్లు తయారు చేసే వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

బాలాజీనగర్‌లో నీటి సరఫరా సమస్యకు పరిష్కారం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పాత పైపులైన్ వల్ల బాలాజీనగర్‌లో నీటి సరఫరాకు అంతరాయం కలిగేది. కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్న విషయం తెల్సుకున్న ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్‌రెడ్డి.. నూతన పైపులైన్ పనులను చేపట్టారు. ఇందుకు సంబంధించిన పనులను శుక్రవారం ఆమె దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రానున్న వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



పరిపాలన సౌలభ్యం కోసమే పంచాయతీ భవనం

నవతెలంగాణ-ఝరాసంగం

పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీ కార్యాలయానికి సొంత భవనం నిర్మించి ప్రారంభించినట్టు ప్యారవరం సర్పంచ్ సంజీవమ్మ తెలిపారు. ఝరాసంగం మండలంలోని ప్యారవరంలో ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షల వ్యయం చేసి గ్రామపంచాయతీ కార్యాలయానికి నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ సంజీవమ్మ, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయడమే కాకుండా సొంత భవన నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. తమ పంచాయతీ కార్యాలయానికి సొంత భవనం ఏర్పాటు చేయడంతో పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పలు రకాల నిధులు మంజూరు చేయడంతో తమ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకోగలిగామని గుర్తు చేశారు. అందరి సహకారంతో తమ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామని భవిష్యత్తులో కూడా ఇది కొనసాగుతుందని సర్పంచ్ సంజీవమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ నరోత్తం, ప్యారవరం గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ మాణిక్యం,వార్డు సభ్యులు, ఝరాసంగం మండల గ్రామపంచాయతీ కార్యదర్శుల బృందం, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎఫ్‌డీఎస్‌లోకి టేంకటి కుమార్..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి మాజీ జిల్లా కార్యదర్శి టేంకటి కుమార్ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి (ఏఐఎఫ్‌డఎస్)లో చేరారు. నారాయణఖేడ్ పట్టణంలోని ఓ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం నిర్వహించిన ఏఐఎఫ్‌డీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పల్లె మురళి, గడ్డం నాగార్జున హాజరు కాగా.. వారి సమక్షంలో కుమార్ జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా మురళి, నాగార్జున మాట్లాడుతూ.. ఎన్నో ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ పదేండ్ల పాలనలో విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయన్నారు. మార్పు కోసం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా నీళ్లు, నిధులు, నియామకాలు ప్రజలకు అందించే విధంగా పాలన సాగించాలన్నారు. ప్రయివేటు యూనివర్సిటీలను రద్దుచేసి ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక గ్రాంట్స్ విడుదల చేయాలన్నారు. ఫీజు రియంబర్స్మెంట్స్, స్కాలర్షిప్ల విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ చేరికలో పవన్, మహేష్, దిలీప్, విష్ణు, విజయ్, పాండరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత-శాస్త్ర దినోత్సవం



నవతెలంగాణ-జోగిపేట

నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతిని పుంస్కరించుకుని గణిత శాస్త్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రమేష్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో తెచ్చిన ఫలితాలను, వారి జీవిత విశేషాలను వివరించారు. గణిత శాస్త్ర విభాగ అధ్యాపకురాలు ఎల్.సరితా రాణి మాట్లాడుతూ.. నేటి సమాజంలో గణిత పరిజ్ఞానం అనేది నిజ జీవితంలో ఒక భాగమని, విద్యార్థులు గణిత శాస్త్ర పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు గణిత శాస్త్ర పరిజ్ఞానం ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ ఏ. గోపాల్, వ్యాయామ అధ్యాపకురాలు సుప్రియ, అధ్యాపకులు శైలజ, సమ్యామి, శ్రీ ప్రియ, రేష్మా దేవి, కల్పన, మాధవి, అధ్యాపక, అధ్యాపకేతర,విద్యార్థులు పాల్గొన్నారు.

కేంబ్రిడ్జ్ పాఠశాలలో....

జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా కేంబ్రిడ్జి పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలను మండల విద్యాధికారి కృష్ణ తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మణ్, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : భారత ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక నారాయణ హై స్కూల్ లో గణిత శాస్త్ర దినోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ మాట్లాడుతూ.. గణిత శాస్త్రం ప్రత్యేకతను, రామానుజన్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం వెంకట్, అకాడమిక్ అశోక్, రాజ్, కోఆర్డినేటర్ కనక రాజు, రాధిక, వైస్ ప్రిన్సిపాల్ తేజస్వి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు గణితశాస్త్ర సంబంధ ఆటలతో ఆనందించారు.

మునిపల్లి : మండలంలోని మల్లికార్జునపల్లి ప్రాథమిక పాఠశాలలో గణితశాస్త్ర మేధావి రామానుజన్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ రకాల పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక సర్పంచ్ విమలమ్మ బహుమతులను అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు గణిత బోధన చేస్తున్న ఉపాధ్యాయులు చంద్రమౌళికి గణిత దినోత్సవం సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మల్లికార్జునపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, రమణ, చంద్రమౌళి,సృజనకుమారి, గ్రామ సర్పంచ్ విమలమ్మ, ఈశ్వరమ్మ, జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హత్నూర : మండల కేంద్రమైన హత్నూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయుని ఎం.రామతా ఆధ్వర్యంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత శాస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆర్ రమాదేవి సంద ర్శించి మాట్లాడుతూ.. గణిత శాస్త్రంలో రామానుజన్ చేసిన కృషి ఎనలేనిదని గుర్తు చేశారు. విద్యార్థులు గణితాన్ని ఇష్ట ంతో నేర్చుకోవాలని తదితర అంశాలపై సూచనలు చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శనలో ప్రధానంగా పదోతరగతి విద్యార్థి శ్రీకాంత్.. శ్రీనివాస రామానుజన్ సంఖ్య పై చేసిన విశ్లేషణ, 8వ తరగతి విద్యా ర్థులు ఆనంద్ కిరణ్‌లు చేసిన అంకెలతో ఆడుకుందాం పజిల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రయ్య భీమ్ గోండ, విద్యార్థులు పాల్గొన్నారు.







ఓటరు జాబితా రూపకల్పనపై కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌వోలతో ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, పరిష్కరణ, పోలింగ్ కేంద్రాల క్రమబద్దీకరణ, శుద్ధమైన ఓటరు జాబితా రూపకల్పన తదితర అంశాలపై కలెక్టర్ శరత్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్-ఎస్ఆర్-2024 లో భాగంగా వచ్చే జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన వారందరినీ ఓటర్ జాబితాలో నమోదు చేయించాలన్నారు. జనవరి 6,2024 న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు అభ్యంతరాలను, క్లెయిమ్స్ ను స్వీక రించి, ఫిబ్రవరి రెండవ తేదీ లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితాను వెలువరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు జాబి తాలో ఇంకా డబుల్ ఓటర్లు, చనిపోయిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలుంటే ఓటర్ జాబితా నుండి తొలగించాలన్నారు. వంద ఏండ్లు పైబడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో విచారించాలన్నారు. 1500కు మించి ఓటర్లు ఉన్నచోట అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఒక ఇంటిలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా జాబితాలో ఫోటోలు, ఇంటి నంబర్లు, పేర్లు, వయస్సు, పుట్టిన తేదీ వంటి ఏవైనా ఇంకా ఎక్కడైనా తప్పులు ఉంటే.. వాటిని సవరించుకుని శుద్ధమైన ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో అందుబాటులో గల ప్రభుత్వ భూముల వివరాలు అందించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. జిల్లాలో క్రిస్మస్ వేడుకల నిర్వహణ, క్రిస్టియన్ లబ్ధిదారులకు గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణీ త్వరితగతిన చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో మహాలక్ష్మి, చేయూత (రాజీవ్ ఆరోగ్యశ్రీ) పథకాల అమలు తీరుపై పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని, ఆర్టీసీ డీఎం లతో సమీక్షించాలని, అన్ని ఆసుపత్రులను సందర్శించాలని రెవెన్యూ డివిజనల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, డిఆర్‌ఓ నగేష్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఆయా తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



స్టేట్ హెల్త్ డైరెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-కల్హేర్

తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రజారోగ్య సంచాలకులుగా (హెల్త్‌డైరెక్టర్‌గా) ఇటీవలే నియమితులైన డాక్టర్ రవీంద్ర నాయక్‌ను ఖేడ్ డివిజన్ వైద్య బృందం డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ అమృత్ రాజ్, తెలంగాణ రాష్ట్ర హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హెచ్ఏ జట్ల భాస్కర్, ముంతాజ్‌లు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తదితర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

యువత స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేజేఆర్ ఆనంద కృష్ణారెడ్డి అన్నారు. బాచుపల్లిలో ఒడిశాకు చెందిన రవి దత్తు నూతన దుకాణాన్ని ఓపెన్ చేయగా.. కేజేఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెంది, మరో నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జెనా, పాండే తదితరులు పాల్గొన్నారు.

కళలను ప్రోత్సహించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కళాకారులలో ఉన్న కళలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, కళామతల్లి కళ కొంతమందికే అబ్బుతుందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు-2024ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై.. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో 15-29 ఏండ్ల యువతీ యువకులకు జానపద గ్రూప్ సాంగ్, జానపద గ్రూప్ డాన్స్ ,సోలో(వ్యక్తిత్వ) సాంగ్,సోలో డ్యాన్స్, అంశాలలో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక యుగంలో మరుగున పడుతున్న సాంప్రదాయాలను వెలికితీయాలనే ఉద్దేశంతోపాటు, యువతలో దాగి ఉన్న కళలను బయటకి తీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మన దేశం భిన్న సంస్కృతులు సాంప్రదాయాలకు నిలయమని, సాంప్రదాయాన్ని భావాన్ని వ్యక్తీకరించడంలో కళలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, కళాకారులు తమ ఆట, పాట, నృత్యంమాట, హావభావాలతో ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొస్తారన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాట సమయంలో కళాకారుల ఆటపాటలతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిందని, ప్రతి వ్యక్తికి ఉద్యమ భావం చేరిందన్నారు. యువత అన్ని రంగాల్లో ముందుండాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, జిల్లాస్థాయి యువజన ఉత్సవ పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయికి వెళ్లాలని ఆయన ఆశించారు. రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణుగోపాల్ మాట్లాడుతూ.. పల్లె ప్రకృతికి నిదర్శనం జానపదమని, స్వామి వివేకానంద స్ఫూర్తితో కళాకారులు ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం ఆయా పోటీల్లో(120) మంది కళాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. జిల్లా స్థాయిలో ఆయా పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి రామచందర్ రావు తెలిపారు. అనంతరం పోటీలలో పాల్గొన్న కళా కారులకు స్వామి వివేకానంద షీల్డులు మరియు సర్టిఫికెట్స్ ను అందచేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ నగేష్, జిల్లాయువజన క్రీడల శాఖ అధికారి రామచందర్ రావు, డీడబ్ల్యుఓ. సంధ్యారాణి, న్యాయ నిర్ణేతలు, యువత, విద్యార్థులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీల సస్పెన్షన్ అప్రజాస్వామికం



నవతెలంగాణ-సంగారెడ్డి

పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజు అన్నారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ నుంచి ఐబి వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదన్నారు. పార్లమెంట్‌లో పొగ బాంబులు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వారు హాల్లోకి రావడానికి ఎంట్రీ పాసులు ఇచ్చిన ఎంపీని సస్పెండ్ చేయాలని ప్రతిపక్ష పార్టీలైన (ఇండియా కూటమి) డిమాండ్ చేస్తే.. ఆ డిమాండ్ చేసిన పార్లమెంటు ఎంపీలను సస్పెండ్ చేసిన దుర్మార్గ చర్యగానే భావించాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. పొగబాంబుకు అవకాశం కల్పించిన ఎంపీని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. లేని యెడల నియంత పాలనకు చరమగీతం పాడడానికి ప్రజలను చైతన్యం చేస్తామని హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగైపోయిందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం నాయకులు యాదవ రెడ్డి, యాద గిరి, నర్సింలు, అశోకు, శ్రీనివాస్, రమేష్ గౌడ్, సీపీఐ నాయకులు మహబూబ్, పెంటయ్య, వినోద, మని, పంతులమ్మ, రాజు, వెంకటేశం, మల్లేశం, కమలమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



ముర్షద్ దర్గాలో మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన దామోదర్ రాజనర్సింహ.. ఎన్నికల్లో గెలవాలని జోగిపేట పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు అన్నాసాగర్ వద్ద గల ముర్షద్ దర్గాలో మొక్కుకున్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా దామోదర్ రాజనర్సింహ పదవీ బాధ్యతలు చేపట్టడంతో శుక్రవారం పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు అలీ అబ్బాస్, చోటు, నజీర్, అడ్డు, చోటు ఖాన్, రిజ్వాన్, అలీ, అగర్‌లు దర్గాకు వెళ్లి చాదర్ కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తాము అనుకున్నట్లుగా ఎన్నికల్లో తమ ప్రియ తమ నాయకులు దామోదర్ రాజనర్సింహ గెలుపొందడంతో మొక్కు తీర్చుకున్నట్లు వారు తెలిపారు.

బీవీ రాజు ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా 2కె23 ప్రోమోతిన్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో 2కె23 ప్రోమోతిన్ సదస్సులు కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా టాటా టెక్నాలజీ ప్రెసిడెంట్ ప్రహ్లాద రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతలో విద్యార్థుల పాత్రను వివరించారు. ఈ ప్రోమోతిన్ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు హాజరై సాంకేతిక పరికరాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సదస్సును రెండ్రోజులపాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణు విద్యాసంస్థల సెక్రటరీ ఆదిత్య, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ ,ప్రిన్సిపల్ సంజయ్ దుబే, డాక్టర్ పూర్ణ చందర్ రావు, డాక్టర్ ఉదయ్ కిరణ్, ప్రొఫెసర్ నీలాద్రి డే, మేనేజర్ బాపిరాజు ,కాంతారావు, అశోక్ రెడ్డి లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

కాంగ్రెస్ ఎంపీలను సస్పెండ్ చేయడం హేయనీయం

నవతెలంగాణ-మెదక్



పార్లమెంట్ సమావేశాల్లో గతకొద్ది రోజుల క్రితం జరిగిన అగంతకుల చొరబాటుపై ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలను బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్ అన్నారు. శుక్రవా రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంలో పార్లమెంట్‌లో అగంతకులు చేరే లా చేశారని ఆరోపించారు. పార్లమెంట్‌లో కనీస సెక్యూరిటీ లేకుండా నిర్వహించడం సిగ్గుచేట న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మ్యాకల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరి క్రిష్ణ, బొజ్జ పవన్, ఇస్మాయిల్, మంగమోహన్‌గౌడ్, భూపతి, అశోక్‌రెడ్డి, సంజీవ్, ప్రభాకర్, రాజు, కరీం తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ స్ఫూర్తితో లక్ష్యాలు సాధించాలి

నవతెలంగాణ-చేగుంట



గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోని.. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ సూచించారు. చేగుంట పట్టణ కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత మేళను జిల్లా విద్యాధికారి సందర్శించి.. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన బోధన అభ్యాస పరికరాలను పరిశీలించి అభినందించారు. ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పాఠశాల సిబ్బంది డిఈఓ రాధా కిషన్ శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అకాడమిక్ మానిటరీ ఆఫీసర్ సుదర్శన మూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు నీరజ, ఉపాధ్యాయులు రాజేశ్వర్, ఈశ్వరయ్య, శ్రీ వాణి, చల్లా లక్ష్మణ్, రావుల వెంకటేష్,రాథోడ్, రాధా, సరస్వతి, రమ,చక్రదర్ శర్మ, శారద, రఘుపతి,భవాని తదితరులు పాల్గొన్నారు.

29 ఏండ్లకు పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల కేంద్రమైన కౌడిపల్లి బాలుర జిల్లా పరిషత్ పాఠశాల 1994-95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 29 ఏండ్ల తర్వాత విద్యార్థులు, గురువులు ఒకచోటుకు రావడంతో అందరూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని.. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి పాఠశాలకు తమ వంతు సాయంగా లక్ష 50వేలతో డయాస్ నిర్మించి.. చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనదని, ప్రతీ విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని చేరాలంటే విద్యార్థికి క్రమశిక్షణ, గౌరవం ఉన్నప్పుడే లక్ష్యాన్ని చేరుతాడన్నారు. భయం వదిలి లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లినప్పుడే ఉన్నత స్థాయికి చేరుతామన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు గురువులను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు మోహన్ రెడ్డి, ప్రభాకర్, పుండరీకం గౌడ్, రాములు, పాఠశాల చైర్మన్ జగన్, ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ, జిల్లా డీఈఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ విజయ, ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి, ఎంపిటిసి మంజుల, పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

మోడీ ప్రభుతంలో ప్రజాస్వామ్యం ఖూనీ

నవతెలంగాణ-నర్సాపూర్



కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ విమర్శిం చారు. పార్లమెంట్‌లో అకారణంగా ఇండియా కూటమి ఎంపీలను బీజేపీ ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా చేపట్టారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో ఇండియా కూటమి ఎంపీలు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసినందుకు అకారణంగా ఇండియా కూటమి ఎంపీలను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. వచ్చే రోజుల్లో బిజెపి ప్రభు త్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నాయకులు కమలా పుల్ సింగ్, హంసి బాయి, వినోద, నరేందర్ రెడ్డి ,సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్ ,రామ గౌడ్ ,షేక్ అలీ, రిజ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో ఘనంగా క్రిస్మమస్ వేడుకలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట సమీపంలో గల లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో శుక్రవారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చ్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్.ను చర్చి నిర్వాహకులు హనోక్ కృష్ణ ,హెఫ్జిబా రేణుక తో పాటు ముఖ్యఅతిథిలు పాస్టర్స్ సువర్ణ , జేఎల్ఎం అబ్రహం జోశున్న లు కుటుంబ సభ్యుల చేతుల మీదుగా నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. అదేవిధంగా చర్చి ఆధ్వర్యంలో పేద మహిళలకు బట్టలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సువర్ణ రాజు, హనోక్ కృష్ణలు మాట్లాడుతూ.. క్రిస్టమస్ వేడుకలను ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ నాగరాజ్, ప్రభు, బాలరాజ్, బిక్షపతి గౌడ్, క్రైస్తవ సోదరులు దేవదాస్, పాల్ , అమోస్ ,పీటర్ ,పాల్ ,లాజర్స్, దివ్య,జ్యోతి, స్మరన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



క్రిస్మస్ పండుగ సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డ్‌లో గల మెథడిస్ట్ చర్చ్ చుట్టు పక్కల పేరుకుపోయిన పిచి మొక్కలు మరియు చెత్తను డోజర్ సాయంతో వార్డ్ కౌన్సిలర్ అభిషేక్ సర్కార్ ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. అదేవిధంగా క్రిస్మస్ పండుగ ఏర్పాట్లను కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, నాయకులు మనోహర్, మెథడిస్ట్ చర్చి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పీవీ రావు సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-సంగారెడ్డి

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు పీవీ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని మాల మహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బి.జనార్ధన్ కొనియాడారు. సంగారెడ్డి అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పీవీ రావు వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై.. ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఉద్యోగల సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు విజయరావు ప్రధాన కార్యదర్శి రాజు కలిసి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ చెల్లదని తేల్చిన మహానుభావుడు పివి రావు అని అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దళితులను విడదీసి పాలించాలని చూసిన చంద్రబాబు నాయుడుకి ఘాటుగా గుణపాఠం చెప్పారన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీ వర్గీకరణ చెల్లదని గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమించిన మహనీయుడు పీవీ రావు అని అన్నారు. తన తుది శ్వాస వరకు దళితుల ఐక్యత కోసం పోరాటం చేశారని కొనియాడారు. తన ఉద్యోగాన్ని తన ప్రాణాన్ని లెక్కచేయకుండా అంబేద్కర్ ఆలోచన విధానంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలంతా ఐక్యంగా ఉద్యమించి రాజ్యాధికారం సాధించాలని లక్ష్యంతో పోరాటం చేశారన్నారు. అగ్రవర్ణ రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టి బహుజన రాజ్య అధికార స్థాపన ద్వారానే ఆ మహనీయుడికి నివాళులర్పించినట్లని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం ప్రధాన కార్యదర్శి మధుసూదన్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు విజయరావు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రాజు, అశోక్ ఎంపీపీ, సదానందం, అర్జున్, ప్రవీణ్ సంచుల, అనంతరం, మొగులయ్య , మానేయ, సదాశివపేట మండల మాలమహానాడు అధ్యక్షుడు గోపాల్, రవికుమార్, శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గప్రసాద్, బక్కయ్య పాల్గొన్నారు.

యువత దేశం కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-మెదక్

భారతదేశంలో ఉన్న సంస్కృతి, సంప్రదాయాలు, బాషాలను యువత గౌరవిస్తూ దేశం కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. జనవరి 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మెదక్ పట్టణంలోని వైస్రాయ్ గార్డెన్ లోనిర్వహించిన జిల్లాస్థాయి యువజన వారోత్స వాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతదేశం అతి పెద్ద దేశమని, మాతృ భూమి పైన గౌరవం, ప్రేమను కలిగి ఉండాలని యువతకు సూచించారు. యువత శక్తి గొప్పదని, సమాజంలో బాధ్యతలను కలిగి ఉండాలన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చాలా మంది జిల్లాలోని యువత నూతన ఓటరుగా నమోదు చేసుకొని, ఓటుహక్కు వినియోగించడం వలన రాష్ట్రంలో ఓటు హక్కు వినియోగంలో మెదక్ జిల్లాకు ద్వితీయ స్థానం దక్కిందన్నారు. యువత సన్మార్గంలో ప్రయ



ణం చేయాలని, ప్రాథమిక విద్య నుంచే బేసిక్స్ మీద పట్టు సాధించాలని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచే విజ్ఞన నిర్మాణంలో శ్రాస్తల మీద పట్టు సాధించి ఉన్నతస్థాయి ఉద్యోగాలను సాధించి తల్లితండ్రుల గౌరవాన్ని పెంచాలన్నారు.

మెదక్ జిల్లా వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో ఎన్నో ఉన్నతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ప్రాథమిక విద్యలో తొలిమెట్టు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్నతి, 10 వ తరగతి వారికి లక్ష్య లాం టి ఎన్నో నూతన విద్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ కార్యక్రమాలను ఉపయోగించి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున సెల్ ఫోన్లు, యూట్యూబ్, సోషల్ మీడి యా లాంటి వాటి మీద సమయం వృద చేసుకోవొద్దని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డ్రగ్స్, లిక్కర్ లాంటి వాటిని సమూలంగా నిర్మూ లిస్తుందని, డ్రగ్స్, లిక్కర్ జోలికి పోకుండా యువత సన్మార్గంలో ప్రయా ణించి బంగారు భవష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. అంతకుముందు విద్యార్థులు పలు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ జన మరియు క్రీడల అధికారి నాగరాజు, జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'ఆదర్శ' పాఠశాల విద్యార్థికి గోల్డ్ మెడల్

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో ఉన్న ఆదర్శ పాఠశాల ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి లక్ష్మీ ప్రసన్నకు గోల్డ్ మెడల్ దక్కింది. గత నెల 9న జరిగిన రంగోలి పోటీల్లో ఆమె జాతీయ స్థాయికి ఎంపికైంది. అక్కడ క్రీడల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచింది. దాంతో లక్ష్మీపసన్నను గోల్డ్ మెడల్‌తో సత్కరించారు. కాగా అతి చిన్న వయసులో గోల్డ్ మెడల్ సంపాదించడం తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్‌సిబా హర్షం వ్యక్తం చేశారు. లక్ష్మీ ప్రసన్న తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ ఏకైక కూతురు అటు చదువులో.. ఇటు క్రీడల్లో మంచి గుర్తింపు తెచ్చినందుకు చాలా గర్వంగా ఉందన్నారు.

వినియోగదారుల హక్కులను కాపాడాలి



నవతెలంగాణ-మెదక్

వినియోగదారుల హక్కులను కాపాడాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మెదక్ కలెక్టరేట్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కుల చట్టం 1986లో అమలులోకి వచ్చిందని ఈ హక్కును కొన్ని మార్పులు చేర్పులతో 2019లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొం దించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలు లాంటివి ఆన్లైన్‌లో చూసి మోసపోవోద్దని, ఇలాంటి మోసపురిత ప్రకటనల్ని నమ్మొద్దని, ఉచిత వైఫై ద్వారా హ్యాకర్లు సులువుగా దోచేస్తారని తెలిపారు. పాస్వర్డ్ లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచు కోవద్దని, వినియోగదారుడు ఏదైనా వస్తువును కొను గోలు చేస్తున్నప్పుడు వస్తువు తయారి చిరునామా, వస్తువు తయారి తేది, వస్తువు గడువు తేది, కస్టమర్ కేర్ నెంబర్‌లను సరిచూసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్, క్యూఆర్ కోడ్ సిస్టం, మొబైల్ ఆప్‌ల ద్వారా చెల్లింపులు జరిపే ముందు తగు జాగ్రతలు పాటించాలన్నారు. రైతులు విత్త నాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్ర త్తగా ఉండాలని ఏదైనా వస్తువు కొంటే రశీదు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. వినియోగదారులు మోసానికి గురైతే జిల్లా వినియో గదారుల సమాచార కేంద్రంలో ఫిర్యా దు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు శ్రీనివాస్, బ్రహ్మరావు, సుధాకర్, మొగులయ్యవెంకటేశం పాల్గొన్నారు.

ఎంపీల సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలి

నవతెలంగాణ-మెదక్



పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఎంపీల పై వేసిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.బస్వారాజ్, కె.మల్లేశం డిమాండ్ చేశారు. 146 మంది ప్రతిపక్ష ఎంపీలపై కేంద్ర మోడీ ప్రభుత్వం వేసిన సస్పెన్షన్‌ను వ్యతిరేకిస్తూ.. శుక్రవారం మెదక్ పట్టణంలోని బస్ డిపో ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భద్రతా వైఫల్యం పై చర్చించాలని, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భద్రత వైఫల్యంపై ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటులో ఆందోళన చేసిన 146 మంది ప్రతిపక్ష ఎంపీలపై మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరి ంచిద న్నారు. పార్లమెంట్ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఏకంగా 146 మంది ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెన్షన్ చేసిందన్నారు. అప్రజాసామిక చర్యల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆల్ టైం రికార్డు సృష్టించిందన్నారు. ప్రజావాణిని వినిపించే ప్రతిపక్షాల సభ్యులను పార్లమెంటు నుంచి గెంటి వేసి తమ మంద బలంతో సమావేశాలు కొనసాగించిందన్నారు. ప్రజాస్వామ్య మందిరాలుగా పరిగణించే చట్టసభల్లో సమాలోచనలు సమగ్ర చర్చ జరగాలంటే ప్రతిపక్షాల ప్రాతినిధ్యం ఆవశ్యమన్నారు. కానీ మోడీ సర్కార్ ప్రతిపక్ష సభ్యులు సభలో ఉన్న లేకపోయినా సరే ప్రశించిన ఎంపీల పై సస్పెన్షన్ వేటు వేస్తూ నిరంకుశత్వాన్ని చాటుకుంటుందన్నారు. పార్లమెంటు భద్రతతో సహా, దేశ ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చకు పట్టుబట్టినదే తడవుగా సదారు సభ్యులపై నిలదీసిన ఎంపీలందరి పైన ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద సస్పెండ్ చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ మోడీ ప్రభుత్వం పార్లమెంటులో చట్టాలను చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుంచి అమలులో ఉన్న భారతీయ శిక్షాస్మృతి చట్టం, నేర శిక్షాస్మృతి చట్టం, సాక్షాధార చట్టం స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చేందుకు రూపొందించిన మూడు నెల శిక్షాస్మృతి బిల్లులకు లోక్ సభ ఆమోదం తెలిపిందన్నారు. బిజెపి దానికి ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతు ఇచ్చే పార్టీలతో తూతూ మంత్రంగా చర్చ జరిపి కీలకమైన బిల్లులను ఆమోదించారన్నారు. పై మూడు చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయరాహిత, భారతీయ నాగరి సురక్ష సమేత, భారతీయ సాక్ష్యా పేరుతో మూడు కొత్త బిల్లులను తీసుకొచ్చిందన్నారు. మూజువాని ఓటుతో ఈ మూడు బిల్లులను పార్లమెంటులో ఆమోదం చేసిందన్నారు. కావున మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా ఎంపీలపై వేసిన సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు సంతోష్, నాయకులు సత్యం, జగన్, అజయ్, రాజిరెడ్డి నాగమణి, చౌకత్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

నవతెలంగాణ-కొల్చారం



ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రజలతో మమేకమై పని చేయాలని కొల్చారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కొరబోయిన మంజుల కాశీనాథ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. యెనగండ్ల, రాంపూర్ గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై సర్పంచులు వీరారెడ్డి, రామిరెడ్డిలు విద్యుత్ శాఖ ఏఈ హమ్మద్ అలీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో తాగునీరు రావడంలేదని సర్పంచులు ఏఈ శ్రీకాంత్ పట్ల అసహనం వ్యక్తం చేశారు. రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా ప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎంపీపీ మంజుల కాశీనాథ్, రంగంపేట సర్పంచ్ బండి సుజాత రమేష్‌లు రంగంపేట వైద్యాధికారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా కొల్చారం మండలానికి 111 పనులు మంజూరు కాగా, 95 పనులు పూర్తయినట్లు పంచాయతీరాజ్ సహాయ ఇంజనీర్ ఇర్ఫాన్ హుస్సేన్ తెలిపారు. ఎన్నికల కోడ్ తో కొన్ని పనులు ఆగిపోయాయని వాటిని త్వరలోనే పూర్తి చేస్తామని, కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన పనులు ప్రారంభించని వాటిని ప్రభుత్వ నిర్ణయం వచ్చేవరకు ఆపడం జరుగుతుందన్నారు. నీటిపారుదల శాఖకు చెందిన పనులు చేపట్టిన సర్పంచులకు బిల్లులు వచ్చేలా చూడాలని ఎంపీపీ మంజుల కాశీనాథ్ ఏఈ మహేష్ కు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గంగుల గణేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సర్పంచులు నెల్లి కిష్టయ్య, బండి సుజాత రమేష్, మాధవి శ్రీశైలం, వీరారెడ్డి, రామ్ రెడ్డి, ఎంపీటీసీలు భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, మమత యాదగిరి, అరుణ కృష్ణ గౌడ్, కవిత, ఆయా శాఖల అధికారులు డాక్టర్ రమేష్, ఆర్ఐ ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఏపీఎం సుశీల్వ, ఎంఐఎస్ సంపత్ కుమార్, విట్టల్ నాయక్, డాక్టర్ హర్షిత తదితరులు పాల్గొన్నారు.

'నిజాంపేట'లో దొంగల బీభత్సం

20 మంది రైతులకు చెందిన మోటార్లకు బిగించే కేబుల్ వైర్లు, ఓ బైక్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు

సీసీ కెమెరాలు ఉన్నా.. వీధిలైట్లు వెలగకపోవడంతో గుర్తించడం కష్టతరం

నవతెలంగాణ- నిజాంపేట

మండల కేంద్రమైన నిజాంపేటలో దొంగల బీభత్సం సృష్టించారు. ఒకేరోజు రేగట్ల మైసమ్మ ప్రాంతంలోని దాదాపు 20 మంది రైతుల మోటార్లకు బిగించే కేబుల్ వైర్లతో పాటు.. గ్రామానికి చెందిన కమ్మరి రాజేష్ బైక్‌ను(టీఎస్ 35జి4937)ను ఎత్తుకెళ్లారు. దాంతో మండల కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయా ందోళనకు గురవుతున్నారు. బైక్‌ను ఎత్తుకెళ్లిన స్థలం పోలీస్ స్టేషన్‌కు కూత పెట్టు దూరంలోనే ఉండడం గమనార్హం. అయితే దుండగులు సీసీ కెమెరాలో రికార్డు అయ్యారని.. తొందరలోనే పట్టుకుంటామని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

కాగా గ్రామస్తులు ఒక్కొక్కరు రూ.5000,10,000, 20,000 నుంచి రూ.50,000 వరకు చందాలు వేసుకుని దాదాపు రూ.7 లక్షలతో గ్రామం చుట్టూ, చౌరస్తాల వద్ద సీసీ కెమెరాలను అమర్చారు. అయితే కొన్ని కెమెరాలు బిగించిన దగ్గర లైట్లు లేకపోవడంతో చీకటి ఉండి.. దొంగలను గుర్తించడం కష్టమవుతున్నదని గ్రామస్తులు చెబుతున్నారు. మండల కేంద్రమైనప్పటికీ కాంతివంతమైన బల్బులను వేయకుండా చిన్న చిన్న బల్బులను అమర్చారని ఆరోపిస్తున్నారు. కాంతివంతమైన పెద్ద బల్బులను వేస్తే.. దొంగతనాలను అరికట్టవచ్చని, దుండగులను కూడా సులువుగా పట్టుకోవచ్చని చెబుతున్నారు.



చోరీకి గురైన బైక్..

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు 48 మంది ఎంపిక



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని సీఎంఆర్ కాలనీలో ఉన్న ఆదర్శ పాఠశాల గ్రౌండ్‌లో జరిగిన ఖేలో ఇండియా రగ్బీ పోటీల్లో 45 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. అండర్ 14 అండర్, అండర్ 18, సీనియర్ క్రీడాకారిణుల ఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుంచి 100 మంది పైనా క్రీడాకారుణిలు హాజరయ్యారు. అందులో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారిణిలను ఎంపిక చేసినట్టు కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారినిలు అండర్ 14 బాలికల విభాగంలో గాయత్రి, లాస్య, దివ్య, కావ్య, అక్షయ, రాణి కుమారి, వైష్ణవి, మాధురి, అంకిత, అనురాధ, ప్రియాంక, నందిని ఎంపికయ్యారు. బీ-టీమ్ లో నవనీత, నిహారిక, గోవర్ధిని, నవత, స్వాతి, సుందరి, వర్ష సోనియా, నందిని, అవంతిక, రేహన ఎంపికయ్యారు. జూనియర్ అండర్ 18 విభాగంలో శిరీష ,జ్యోతి, సుజాత, అనిత, పూజ, దివ్య, నిఖిత, కళ్యాణి, శైలజ, పింకీబాయ్, నికిత, సింధుజ ఉన్నారని, సీనియర్ మహిళల విభాగంలో నందిని, భబిత, అఖిల, సంజుల, గీతాం జలి, రజని, జయత, వనజ, మౌనిక, మల్లీశ్వరి ఎంపికయ్యారని కోచ్ తెలిపారు. ఎంపికైన అండర్ 18, సీనియర్ మహిళల జట్లు నేడు, అండర్ 14 బాలికల జట్లు రేపు(ఆదివారం) సికింద్రాబాద్‌లోని ఆర్ఆర్, సి గ్రౌండ్ సౌత్ సెంట్రల్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉదయం 6.30 గంటల వరకు రిపోర్ట్ చేయాలన్నారు.కార్యక్రమంలో నేషనల్ రగ్బీ రెఫరీ కర్ణం మల్లీశ్వరి, జిల్లా పీటిల అసోసి యేషన్ అధ్యక్షుడు నాగరాజు, పీడీలు శారద, వెంకటే ష్, మంజుల, నర్సింలు పీఈటీ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్



శివ్వంపేట మండల పరిధిలోని శభాష్‌పల్లి గ్రామానికి చెందిన లక్ష్మి లక్ష్మణ్ గౌడ్ దంపతుల కూతురు కరుణ శ్రీ వివాహానికి శివంపేట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నవీన్ గుప్తా పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కారక్రమంలో నాయకులు గణేష్, శ్రీనివాస్ గౌడు, యాదగిరి, నర్సింలు, ప్రశాంత్ ,షాదుల్లా, వినోద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం







నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు పాఠశాలలో గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి బీవీఆర్ ఐటి కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం గణిత శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాపన్నపేట : మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గణితదినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ.. గత సహస్రబ్దిలో ప్రపంచానికి అత్యుత్తమ గణిత సిద్ధాంతాలను, సూత్రాలను అందించిన గణిత మేధావిగా రామానుజన్‌ను అభివర్ణించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, గణిత ఉపాధ్యాయులు వెంకటేశం, పద్మ, జాకీర, అశోక్, నాగరాజు, రాజు, సుకన్య జరీనా, షబానా, సుభాష్ పాల్గొన్నారు.

నార్సింగి : మండల పరిధిలోని శేరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జీ ప్రధాన ఉపాధ్యాయుడు తిరుపతి, గణిత ఉపాధ్యాయుడు జగన్నాథం ఆధ్వర్యంలో గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు రంగోలి పోటీలు, టీఎల్ఎం మేళా, ఉపన్యాస పోటీలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ అందించిన సేవలను కొనియా డారు. విద్యార్థులకు గణితం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, జగన్నాథం లతో పాటు ఉపాధ్యాయులు రాజు, యాదగిరి, మాధవి లు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



జీ.వో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. వేతనాల కోసం గత వారం రోజుల నుంచి కార్మికులు నిరసనలు చేస్తూంటే.. అధికారులు స్పందించకపోవడం సరికాదన్నారు. ఈ నేపథ్యంలోనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26000 అమలు చేయాలని లేదా జీ.వో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని.. అలాగే సబ్బులు, నూనెలు, బెల్లం, యూనిఫామ్, చెప్పులు అందజేయాలని మున్సిపల్ కమిషనర్‌తో చర్చించినట్టు చెప్పారు. కాగా చట్టపరమైన సౌకర్యాలు నాలుగు రోజుల్లో పరిష్కారం చేస్తానని.. వేతనాల పెంపు కోసం కొంత సమయం ఇవ్వాలని పెంపునకు కృషి చేస్తానని ఆయన ఆహీ ఇచ్చినట్టు సాయిలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కోసం ఆలోచిస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చిందని కాబట్టి ప్రభుత్వం కార్మికుల కోసం ఆలోచించాలన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని కనీస వేతనాలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మిట్ చేయాలని డిమాండ్ చేశా రు. సమస్యలు పరిష్కరించకుంటే వేతనాలు పెంచుకుంటే పోరాటం తప్ప మరోమార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చిరంజీవి, మున్సిపల్ యూనియన్ నాయకులు సాయిలు, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
శనివారం | 23 డిసెంబర్ 2023 | www.navatelangana.com

కవ్వంపల్లి విజయంతో కొండగట్టుకు పాదయాత్ర

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వద్ద పాదయాత్ర ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణ విజయం సాధించడంతో ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, గుబిరే చంద్రం, సంగెం రాజేందర్, గంగుల ఎల్లం, గంగుల ఐలయ్య కొండగట్టు వద్ద అంజనేయ స్వామి ఆలయం వద్దకు పాదయాత్ర చేపట్టారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ కొబ్బరికాయ కొట్టి పాదయాత్రను ప్రారంభించారు.పాదయాత్రకు మద్దతుగా మండలంలోని అయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీల సస్పెన్స్ సిగ్గు చేటు



నవతెలంగాణ - సిద్దిపేట

ఎంపీలను బిజెపి ప్రభుత్వం సస్పెన్స్ చేయడం దేశ చరిత్రలో నిలుస్తుందని, బిజెపి చేస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు హైదరాబాదులో జరిగే ధర్నా కార్యక్రమానికి వెళుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార్క సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ కు వెళుతూ ఆయన మాట్లాడారు. ఇలాంటి చర్యలు ఏ రాజకీయ పార్టీ కూడా తీసుకోలేదని, ఒకేసారి ఇంతమంది ఎంపీలను సస్పెన్షన్ చేయలేదని, దురదృష్టకరమని అన్నారు. బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద జరిగే కార్యక్రమానికి బయలుదేరి వెళ్లతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బైరి సాయి చరణ్, రవీందర్ రెడ్డి, వెంకట్, అజయ్ రెడ్డి, అర్జున్, భరత్ రెడ్డి, సాజిద్, నారాయణ, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని పనులూ పెండింగ్

- ఇక ప్రజలకు ఇబ్బందులే
- గతపాలకులు, అధికారుల నిర్లక్ష్యమే కారణం
- రింగ్ రోడ్డు, అండర్ డ్రైనేజీ పూర్తి కాలేదు
- రేడియల్ రోడ్లు అసంపూర్తి





నవతెలంగాణ-గజ్వేల్

మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కేంద్రంలో పెండింగ్ పనులు పుష్కలంగా ఉన్నాయి. వీటి పరిస్థితి ఏమిటని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పనులు పూర్తి కాకపోవడంతో ప్రజల రాకపోకలకు, వాహనదారులకు ఇబ్బందులుగా మారాయి. శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం పెండింగ్ పనులపై సమావేశం ఏర్పాటు చేశారు. నిధులు మంజూరైనా కొన్ని టెండర్లు పూర్తికాగా మరికొన్ని టెండర్ దశలో ఉన్నాయి. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభించిన చాలా అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉన్నాయి. కొన్ని పనులు ముగింపు దశకు చేరినా పూర్తికావడం లేదు. మరికొన్ని పూర్తిగా పెండింగ్లో పడ్డాయి. ఇంకొన్నింటికి గ్రీన్ సిగ్నల్ వచ్చినా పనులు ప్రారంభం కాలేదు. రూ.230 కోట్లతో చేపట్టిన రింగు రోడ్డు పూర్తిస్థాయి అనుసంధానం కాలేదు. మరో కీలకమైన రూ.43 కోట్ల విలీన గ్రామాల యూజీడీ పనుల ప్రతిపాదన ఫైలు ప్రభుత్వం ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. అంతేకాకుండా భూసేక రణ పూర్తయి. రూ.2 కోట్ల నిధులు మంజూరైనా గ్రామీణ క్రీడా కేంద్రం' పనుల్లో ముందడగుపడలేదు. కొత్త ప్రభుత్వంలో ఈ సమస్యలు తీరేనా? అని ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ సీఎం కేసీఆర్ చొరవ ఫలితంగా రూ.220 కోట్ల వ్యయంతో 2015లో గజ్వేల్ రింగు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. 16 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాక వివిధ కారణాలతో ఆ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. సుమారుగా 50 శాతం వరకు నిధులను ఖర్చు చేసిన కాంట్రాక్టర్ ఆ పనుల నుంచి తప్పుకున్నాడు. దీంతో 2018 డిసెంబర్ 2021 డిసెంబర్ వరకు అంటే మూడేళ్ల నుంచి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రచార సాధనాలు అనేక కథనాలు అందించాయి. అయినా సంబంధిత శాఖ అధికారులు ప్రభు త్వం కదల లేకపోయింది. అప్పుడు ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు పెద్దగా శ్రద్ధ చూపకపోవడం వల్లే పనులు పెండింగ్లో ఉన్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ప్రభుత్వం ఈ పనులను రూ.118 కోట్లతో రీ-టెండర్ చేయించి 2022 జనవరిలో పనులను పునఃప్రారం భించింది. పనుల్లో కొన్ని మార్పులు, చేర్పులుచేసి పనులు చేపట్టారు. ఈ క్రమంలో రింగు రోడ్డు లక్ష్యం 24 కిలోమీ టర్లు కాగా 22.5 కిలో మీటర్ల మేర రోడ్డు పూర్తయింది. 2023 అక్టోబర్ మూడున అప్పటి మంత్రి హరీష్ రావు పనులు పూర్తికాకముందే రింగ్ రోడ్డును ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూల్ వస్తుందని అధికార పార్టీ నాయకులు శిలాఫలకాలపై పేర్లు వేయించుకున్నారు. అప్పటి ప్రతిపక్షాలకు నోరు తెరవ లేకపోయాయి. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సందబోయిన ఎల్లయ్య మాత్రమే ఈ విషయంపై చాలాసార్లు అధికారులనుఈ ప్రశ్నించారు. 2023 అక్టోబర్ 3న రోడ్డును ప్రారంభించారు. దీనివల్ల ప్రస్తుతం కొంత భాగం వినియోగంలోకి వచ్చింది. కానీ జాలిగామ-ధర్మా రెడ్డిపల్లి గ్రామాల మధ్య గజ్వేల్ రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే బ్రిడ్జి పెండింగ్లో ఉండడం వల్ల మిగిలిన 1.5 కిలో మీటర్ల మేర రింగు రోడ్డు పనులు నిలిచి పోయా యి. దక్షిణ మధ్య రైల్వేశాఖ నిర్లక్ష్యం వల్లే రింగు రోడ్డు అందుబాటులోకి రావడానికి బ్రేకులు పడుతున్నాయని ఆర్అండ్ బీ అధికారులు చెబుతున్నారు. అదే విధంగా సంగా పూర్ రోడ్డు వైపున కూడా 200 మీటర్ల పొడవునా పనులు పూర్తి చేయాల్సి ఉంది.

పెండింగ్లో డ్రైనేజీ పనులు

గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాల్లో చేపట్టాల్సిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రతిపాదన పెండింగ్లో పడింది. గజ్వేల్, ప్రజ్ఞాపూర్లో రూ.156 కోట్లతో యూజీడీ పూర్తి చేయగా రెండో విడతలో మరో రూ.49 కోట్ల వ్యయంతో విలీన గ్రామాలైన ముట్రాజ్ పల్లి, క్యాసారం మధిర గ్రామాలైన రాజిరెడ్డిపల్లి, సంగుపల్లి లో పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపి మూడేళ్లు రాస్తున్న అప్పటి అధికార పార్టీ నాయకులు పట్టించుకో కపోవడం వల్ల ప్రతిపాదనలు మూలకు పడ్డాయి.

గ్రామీణ క్రీడా కేంద్రం

గజ్వేల్లో మరో కీలకమైన ప్రాజెక్టు గ్రామీణ క్రీడా కేంద్రం పనుల్లో కూడా ముంద డుగు పడడం లేదు. రెవెన్యూ యంత్రాంగం పట్టణంలోని షాదీఖానా సమీపంలో ఏడా దిన్నర క్రితమే 560/1 సర్వే నెంబర్లో 20 ఎకరాల భూమిని కేటాయించి స్పోర్ట్స్ ఆధారి టీకి అప్పగించారు. అందులో అంతర్భాగంగా నిర్మించనున్న ఫుట్బాల్ కోర్టు కోసం ఇప్ప టికే రూ.2 కోట్ల నిధులు కూడా మంజూర య్యాయి. కానీ పనులు ప్రారంభం కాలేదు. ప్రస్తుతం పెండింగ్లో ఉన్న ఈ భారీ అభి వృద్ధి పనులను పూర్తి చేయడంపై కొత్త ప్రభుత్వం స్పందన ఎలా ఉంటుందో అని అక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారు.

రేడియల్ రోడ్ల పరిస్థితి అంతేనా?

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రేడియల్ రోడ్లు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో కాలేకపోయాయి. పట్టణంలో ముట్రాజ్ పల్లి రోడ్డు పూర్తిస్థాయిలో కాలేక పోయింది. సీఎం క్యాంప్ ఆఫీస్ వరకు పనులు పూర్తిచేసిన అధికారులు మిగతా రోడ్ల పనుల విషయంలో చేతులెత్తేశారు. పట్టణంలో పిడిచెడు రోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి ముందున్న రోడ్డుకు ఒకే ఇల్లు అడ్డం ఉన్నప్పటికీ ఆయనకు తగిన న్యాయం చేసి రోడ్డును పూర్తి చేయాల్సి ఉంది. రోడ్డు పూర్తి చేయకుండా అధికారులు చేతులెత్తేశారు. సంగాపూర్ రోడ్డు లో కమాన్ నుండి వాటర్ ట్యాంక్ వరకు రోడ్డు నిర్మాణం నిలిపేశారు. ఇక్కడ కొందరు కోర్టుకు ఒక వారికి కూడా న్యాయం చేయకుండా ఇల్లు తొలగిస్తామని అప్పటి ప్రభుత్వం అధికారులు చెప్పడంతో నివాస గృహాలు షాపులు తొలగింపు జరగలేదు. ఈ రోడ్డు కూడా సగంలోనే ఆగిపోయింది. రైల్వే స్టేషన్ అనుసంధానంగా నిర్మించాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులకు ఆదేశించిన అధికారులు ఇండ్ల తొలగింపు విషయంలో మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం వల్ల కొందరు కోర్టుకు వెళ్లారు. 150 ఇళ్ల వరకు ఉండగా కేవలం 35 ఏళ్ల మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇచ్చినట్లు మిగతా వారికి ఇవ్వడంలో నిర్లక్ష్యం జరిగింది. దీంతో ఇల్లు తొలగించినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇస్తేనే మురికి కాలువ నిర్మించి విధంగా చేస్తామని నివాస గృహాల ప్రజలు చెప్తున్నారు. ఈ రోడ్డు మొత్తం కిలోమీటర్ ఏడు సంవత్సరాలు గడిచిన పూర్తి కాలేకపోయింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహించిన గజ్వేల్‌కు ఇన్చార్జిగా అప్పటి మంత్రి హరీష్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పట్టించుకోకపోవడం వల్లే ఏ పనులు కూడా పూర్తి కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



జాతీయ బేస్‌బాల్ పోటీలకు నిహారిక ఎంపిక



నవతెలంగాణ-బెజ్జంకి

జనవరి 2 నుండి 5 వరకు చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరగనున్న 67వ జాతీయ బేస్ బాల్ పోటీలకు మండల పరిధిలోని వడ్లూర్ బేగంపేట ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఎగోలం నిహారిక ఎంపికైనట్టు పీఈటీ సతీశ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఇటీవల తొర్రూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో నిహారిక ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రశంసలు అందుకుందని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం అభినందనీయమని పాఠశాల బోధన సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.నిహారికను సర్పంచ్ సంజీవ రెడ్డి,ఎస్ఎంసీ ఛైర్మన్ జనాగం శంకర్, ప్రధానోపాధ్యాయుడు గోపి కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ ఎంగ్రేడ్ సాధించడం సంతోషకరం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల న్యాక్‌లో ఎంగ్రేడ్‌తో రాష్ట్రంలో రెండవ స్థానం లో నిలవడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల ఘన కీర్తి కలిగిన, ఎంతో మంది చదివి ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరో కీర్తి ఘటించిందన్నారు. న్యాక్ గ్రేడింగ్ లో మరో ముందడుగు వేసిందన్నారు. ఇటీవల న్యాక్ బృందం సిద్దిపేట డిగ్రీ కళాశాలను సందర్శించారని, వారు కళాశాల పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎంగ్రేడ్‌గా గుర్తింపునిచ్చారని తెలిపారు. రాష్ట్రంలో ఖమ్మం మొదటి స్థానంలో నిల్వగా, సిద్దిపేట డిగ్రీ కళాశాల రెండోస్థానంలో నిలిచిందన్నారు. న్యాక్ గుర్తింపును పెంచుకుంటూ పోతున్న అధ్యాపకుల కృషిని అభినందించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

పల్లవి ప్రశాంత్‌ను బేషరత్‌గా విడుదల చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని, అతన్ని బేషరతుగా విడుదల చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. పల్లవి ప్రశాంత్ అరెస్టును నిరసిస్తూ, విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు సీజన్లో కానీ అల్లర్లు తెలంగాణ రైతు బిడ్డ పల్లవి ప్రశాంత్ విన్నర్ గ నిలిచినప్పుడే జరుగాల, ఇదంతా చూస్తుంటే కక్షపురితమే నని అనిపిస్తుందని, పల్లవి ప్రశాంత్ నిరుపేద ముదిరాజ్ కుటుంబంలో పుట్టడమే పాపమా అని అన్నారు. ప్రశాంత్ పైన పెట్టిన కేసులు ఎత్తివేసి, విడుదల చేయలని లేని పక్షంలో ముదిరాజులంతా ఏకమై ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పడిగె ప్రశాంత్, సుతారి రాజు, పుల్లూర్ సుధాకర్, కండ్లకోయ బాలకృష్ణ, కోరబోయిన సుధాకర్, బోనాల శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు మరువలేనివి

జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డి.మధు



నవతెలంగాణ-చేర్యాల

గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు మరువలేనివని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డి.మధు అన్నారు. రామానుజన్ జన్మదినోత్సవం, గణిత శాస్త్ర జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మధు మాట్లాడుతూ గణిత శాస్త్రంపై రామానుజన్ చేసిన సిద్ధాంతాలు, ప్రయోగాలు ప్రజలకు మేలు చేశాయని అన్నారు. శ్రీనివాస రామానుజన్ తమిళనాడు రాష్ట్రంలోని ఎరోడ గ్రామంలో జన్మించారని, పిన్న వయస్సులోనే గణిత శాస్త్రం పై సిద్ధాంతాలను కనుగొని భారత దేశంలోని గణిత శాస్త్ర మేధావులలో ఒకరుగా గుర్తింపు పొందాలని తెలిపారు. భారత ప్రభుత్వం 2011వ సంవత్సరం నుండి డిసెంబర్ 22న జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం జరుపుచున్నదని అన్నారు. విద్యార్థులు రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని గణిత శాస్త్రములో ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. సమావేశంలో గణిత శాస్త్ర అధ్యాపకులు పరశురాములు ను విద్యార్థులు, అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి. విద్యాసాగర్, కె. శ్రీధర్, జి.రవి, కవిత, స్వప్న, ఎం.శ్యాంసుందర్, బి. చంద్రమోహన్, అనూష, సంపత్ కుమార్, రేవతి కళాశాల సిబ్బంది భవాని ప్రసాద్, బీర్యాని మనోహర్ విద్యార్థులు పాల్గొన్నారు.

పాస్టర్లకు నిత్యావసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ-చేర్యాల

క్రిస్టమస్ పండుగ సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని షాలేం ప్రార్థనా మందిరంలో బ్రదర్ అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 20 మంది పాస్టర్లకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృపావరం, కుమార్, ప్రభాకర్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ చిన్నారి మృతి

నవతెలంగాణ-నంగునూరు

ట్రాక్టర్ ట్రాలీలో ప్రయాణిస్తుండగా ప్రమాద వశాత్తు అదుపుతప్పి బోల్తాపడడంతో అందులో ప్రయాణిస్తున్న చిన్నారికి తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రాజగోపాలపేట హెడ్ కానిస్టేబుల్ రంగారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం ఏసుపేట గ్రామానికి చెందిన యాటగిరి లచ్చుమయ్య, అతని భార్య కాంచమ్మ ఇద్దరు కూతుళ్లు, మరి కొంతమంది గ్రామస్తులతో కలిసి మూడు నెలల క్రితం కోహెడ మండలం బస్వాపూర్ గ్రామ శివారులో కూలీ పనులు చేస్తూ నివాసం ఉన్నారు. అక్కడ పనులు పూర్తి కావడంతో వారి గుత్తేదారు నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం వెంకటపురం గ్రామానికి చెందిన మంచాల వెంకటయ్య నంగునూరులో పని ఉందని అక్కడికి రావాలని చెప్పాడు. దీంతో వారు బుధవారం ఉదయం 11.30 గంటలకు బస్వాపూర్ శివారులో గుర్తుతెలియని ట్రాక్టర్‌ను లిఫ్ట్ అడిగి అందులో గుడిసెలకు సంబంధించిన కట్టెలు, సామాన్లు వేసుకొని ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో నంగునూరు శివారులోని రేకులపల్లి రాంరెడ్డి మామిడి తోట సమీపంలో మూలమలుపు వద్ద డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. అందులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు కాగా అంకమ్మ (8) తలకు, కన్ను భాగంలో తీవ్ర గాయమైంది. స్వల్ప గాయాలు అయిన వారిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. తీవ్రంగా గాయపడిన చిన్నారి అంకమ్మను గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. తండ్రి లచ్చుమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ వివరించారు.

కనపడే దేవుళ్లు పిల్లలు



నవతెలంగాణ-తొగుట

కనపడని దేవుళ్లకు నైవేద్యం పెడతామని, కనపడే దేవుళ్లు పిల్లలని, నా జన్మదిన సందర్భంగా వారికి మిఠాయిలు పంచిపెట్టడం సంతోషంగా ఉందని రిటైర్డ్ టీచర్, కవి రాజమౌళి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో ఘనపురం పాఠశాలలో టీచర్ వృత్తి నుండి పదవి విరమణ పొందానిని, ఇక్కడనే నా 70వ జన్మదిన జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, రాజశ్రీ, వెంకటేశ్వర్లు, వనజ, రాజమౌళి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వికసిత్ భారత్



నవతెలంగాణ-బెజ్జంకి

ఆర్థిక, సామాజిక వృద్ధి, పర్యావరణ సుస్థిరతో పాటు సుపరిపాలన సహా అభివృద్ధి అంశాల దృష్టితో 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి వికసిత్ భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందని, అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అందరి సహకారమవసరమని సర్పంచ్ శెట్టి లావణ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుండారం, గూడెం గ్రామాల్లో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వార గ్రామస్తులకు ప్రచారం నిర్వహించారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులను కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం చేస్తుండగా ఆరోగ్య, వ్యవసాయ, బ్యాకింగ్ శాఖాధికారులు హజరై అయా శాఖల అధికారులు గైర్హాజరవ్వడం గ్రామంలో చర్చనీయాశంగా మారింది. ఎఈఓ శ్వేత, ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ సులోచన,ఆరోగ్య మిత్ర రాజు, ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ,పంచాయతీ కార్యదర్శి రమేశ్,ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, మాధవి,రజిత, ప్రేమలత గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మందులతో వ్యాధిని జయించాడు

ప్రభుత్వం అందించిన మందులతో టీబీ వ్యాధి పూర్తిగా నయమైందని స్థానికుడు బాలయ్య ఆనందం వ్యక్తం చేశాడు. సుమారు 6 నెలల కాలానికి వైద్య సిబ్బంది అందించిన మందులతో వ్యాధిని పూర్తిగా జయించానని తెలిపారు. అనంతరం వైద్య సిబ్బందితో కలిసి సర్పంచ్ శెట్టి లావణ్య బాలయ్యను శాలువా కప్పి సన్మానించారు.వైద్య సేవలందించిన ఆరోగ్య కేంద్రం సిబ్బందికి,ప్రభుత్వానికి బాలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

అక్బరుద్దీన్ వాఖ్యలను ఖండించిన కేకేసీ



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజల తీర్పుతోనే సభ్యులందరూ శాసనసభకు ఎంపికయ్యారని, శాసనసభ నిబంధనలను పట్టించుకోకుండా సభానాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడేలా చేసిన అక్బరుద్దీన్ ఓవైసీ వాఖ్యలను కేకేసీ తెలంగాణ సోషల్ మీడియా కో ఆర్డీనేటర్ మెట్ట నాగారాజు శుక్రవారం ఖండించారు. శాసనసభ మర్యాదను సభ్యులందరూ కట్టుబడి ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాగారాజు విజ్ఞప్తి చేశారు.

ఎంపీల సస్పెన్షన్‌పై నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-చేర్యాల

పార్లమెంటు సమావేశాల సందర్భంగా 142 మంది ఎంపీలను సస్పెన్షన్ చేయడాన్ని కాంగ్రెస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో చేర్యాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె రమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి బందెల మైపాల్ రెడ్డి,భాస్కర్, తాళ్లపల్లి రమేష్, సీనియర్ నాయకులు అంబాల నాగేశ్వర్ గౌడ్, దాసరి శ్రీకాంత్, బుడిగె వెంకటేష్ గౌడ్, కాటం శ్రీనివాస్, నీలం సన్నీ, చింతల మల్లేశం, ఎండి. కాజా, గుస్క కృష్ణ, అంబాల బుచ్చి రాములు గౌడ్, అంబాల శ్రీనివాస్ గౌడ్, పచిమడ్ల వెంకటయ్య గౌడ్, పోతుగంటి ప్రసాద్ గౌడ్, బుట్టి యాదగిరి, జిల్లా వెంకటేశం, నర్ర మహేష్, మేడి చెల్లి రాకేష్, పచ్చిమడ్ల సత్తయ్య, కమలాపురం కిష్టయ్య, బబ్బురు దినేష్, ఎండి నవాజ్, నీలం వినయ్, ఖాతా శీను, జింకల మోహన్, పెద్దుట్ల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ కోసం ఎదురు చూపులు

- ర్యాంకర్ ఎస్ఐల ఆవేదన
- కుటుంబాలకు దూరంగా ఉంటూ అవస్థలు

నవతెలంగాణ-నంగునూరు

మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా ర్యాంకర్ ఎస్ఐలను 10 నెలల నుండి 24 నెలలలోపు సర్వీస్ వున్న అందరినీ తమ స్వంత జిల్లా నుంచి వేరే జిల్లాలకు బదిలీ చేశారు. ఇలా వందలోపు ఎస్ఐలు బదిలీ అయ్యారు. మళ్లీ స్వంత జిల్లాకు రావడానికి ఎదురు చూస్తున్నారు. రాజన్న సిరిసిల్లా జోన్ 3పరిధిలో కరీంనగర్, సిద్దిపేట, సిరిసిల్లా, మెదక్, కామారెడ్డి జిల్లాలు వస్తాయి. చాలా మంది ఎస్ఐలు 58 సంవత్సరాలు దాటి 61 సంవత్సరాలు దాటిన వారున్నారు. వయస్సు దాటినా వారికి మధుమేహం, అధిక రక్తపోటు, పక్షపాతం వచ్చే అవకాశాలు ఉంటాయి. వివిధ రోగాలతో బాధ పడుచు భార్య, పిల్లలను విడిచి ఒంటరిగా విధి నిర్వహణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సరైన ఆహారం తినక రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 58 నుండి 61 సంవత్సరాలకు సర్వీసు పెంచినందున ర్యాంకర్ ఎస్ఐలు విధి లేని పరిస్థితుల్లో ఉంటూ ఒంటరిగా విధి నిర్వహణ నిర్వహిస్తూ.. మనోవేదనకు గురవుతున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మా సొంత జిల్లాలకు బదిలీ చేయాలని వేడుకుంటున్నారు. లేనిపక్షంలో తమకు రిటైర్మెంట్ ఇవ్వాలని చాలామంది సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు తమ బాధలను వినిపించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెూం శాఖ నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి కలుగజేసుకోవాలని ఎదురు చూస్తున్నారు. ర్యాంకర్ ఎస్ఐలు విన్నపాన్ని మన్నిస్తారని సీఎం రేవంత్ రెడ్డి వేడుకుంటున్నారు. వెంటనే ఆదేశాలు జారీ చేయాలని కోరుకుంటున్నారు.

కాకతీయలో ఘనంగా గణితదినోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెరుగు రాజనర్సు హాజరై మాట్లాడుతూ గణితం మానవ నాగరికతతో ముడిపడి ఉందని, అందుకు ప్రతి ఒక్కరు లెక్కలను సక్రమంగా నేర్చుకొని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి మనిషి ఉదయం లేవగానే లెక్కలతో తన జీవితాన్ని మొదలుపెట్టి, నిద్రించే వరకు లెక్కలను అనుసరిస్తారన్నారు. శ్రీనివాస రామానుజన్ తక్కువ కాలం జీవించినప్పటికీ చరిత్రలో నిలిచిపోయిన ఘనత దక్కిందన్నారు. ప్రతి విద్యార్థి గణితములో రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని జూనియర్ రామానుజన్ లా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్లను తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగ్గు మల్లారెడ్డి , ప్రిన్సిపాల్ కవిత, గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ , సారిక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతికి కట్టుబడి ఉండాలి



నవతెలంగాణ- దుబ్బాక

ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని, ఇతర మతస్తులను పరస్పరం గౌరవించుకుంటూ వారితో స్నేహపూర్వకంగా మెదులుకోవాలని సిద్దిపేట ఆర్.డి.ఓ రమేష్ బాబు కోరారు. తెలిసి తెలియక చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తంగా క్షమాపణ కోరాలన్నారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి ,క్రైస్తవ మత పెద్దలతో కలిసి కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. తర్వాత షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కౌన్సిలర్ ఆస యాదగిరి, ఎంపీటీసీలు మంద చంద్రసాగర్, లచ్చమ్మగారి రామిరెడ్డి, నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, తాహాశీల్దార్లు నల్ల వెంకటరెడ్డి, జయంత్, ఉపతహసిల్దార్ సందీప్, ఆర్ఐ లు నరసింహారెడ్డి, బిక్షపతి, నియోజకవర్గంలోని పాస్టర్లు, పలువురు పాల్గొన్నారు.

కూలీల కొరతను అధిగమించాలంటే.. యాంత్రీకరణ పద్ధతి మేలు

- కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ నల్సర్



నవతెలంగాణ-మర్కుక్

వ్యవసాయ సాగులో ఎదురవుతున్న కూలీల కొరతను అధిగమించాలంటే రైతులు వ్యవసాయాన్ని యాంత్రీకరణ పద్ధతిలో ఆయా పంటలను సాగు చేసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డా. నల్సర్, జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మర్కుక్ రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం మెదక్ ఆధ్వర్యంలో మర్కుక్ మండలంలోని ఆయా గ్రామాల రైతులకు కిసాన్ మేళా నిర్వహించారు. రైతులు వీక్షించడానికి స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ నల్కర్ మాట్లాడుతూ దేశంలో మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాల తర్వాత పత్తి సాగులో తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో ఉన్నదని ప్రపంచ దేశాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో భారీ విస్తీర్ణంలో పత్తి పంట సాగు అవుతున్నప్పటికీ ఉత్పాదక శక్తి తక్కువగా ఉందన్నారు. ఈ ఉత్పాదక శక్తిని పెంచడానికి సిఐస్ ఐ ఆర్ నాగ్పూర్ వారి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతి ప్రాజెక్టును చేపట్టి మొత్తం సిద్దిపేటలో 700 ఎకరాలపైగా ఈ పద్ధతిలో ప్రత్తిని సాగు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న కూలీల కొరత అధిగమించాలంటే విత్తనం విత్తినప్పటి నుండి పత్తి తీతవరకు యాంత్రికరణ కావలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు మరియు పూత తొందరగా మరియు 20 నుండి 30 వరకు వస్తున్నాయి. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఏరువాక శాస్త్రవేత్త డా.పల్లవి మాట్లాడుతూ వరిలో విత్తనం వెదజల్లే పద్ధతతో రైతాంగానికి అనేక లాభాలున్నాయి. నారుమడి పద్ధతిలో ఎకరాకు 25%-30% కేజీల విత్తనం అవసరం ఉంటుంది. నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుంది. నారు మడికి రూ. రెండువేలకు పైగా ఖర్చవుతుంది. వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ. 6వేలు ఖర్చు అవుతుంది. వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతుంది. కూలీల ఖర్చు అసలే ఉండదు. ఒక వ్యక్తి రోజుకి మూడెకరాల వరకు మాట్లాడుతూ విత్తనం వేసుకోవచ్చు. రైతు కుటుంబమే విత్తనం వేసుకోవచ్చు. దీంతో ఎకరాకు రూ. 6వేల నుంచి రూ. 8వేల వరకు ఖర్చు మిగులుతుంది. అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్, ఎఓ నాగేందర్ రెడ్డి, వసంత రావు , కెవికె శాస్త్రవేత్తలు డా. రవి, ప్రతాపరెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్,ఆయా గ్రామాల రైతులు తదితరులున్నారు.

మొక్కలను కాపాడాలి



నవతెలంగాణ-సిద్ది పేట

హరిత శుక్రవారంలో భాగంగా రంగనాయక సాగర్ వద్ద గల నర్సరీలో మున్సిపల్ కమిషనర్ సంపత్కుమార్ మొక్కలకు నీళ్ల పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఉన్న ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలని, ఉన్న మొక్కలను కాపాడాలని కోరారు. ప్రతిరోజు మొక్కలకు నీరు పోసి, హరిత సిద్దిపేటగా మార్చడానికి పట్టణ ప్రజలు సహకరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ ఐలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబంలోని ఓటర్లను ఒకే బూత్లో చేర్చాలి

తహసీల్దార్కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

ఓటర్ జాబితాలో నూతనంగా నమోదైన, గతంలో నమోదు చేసిన కుటుంబంలోని ఓటర్లను ఒకే బూత్లో, ఒకే దగ్గర చేర్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు కాంగ్రెస్ శ్రేణులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తహసీల్దార్ శ్యామ్ కు కాంగ్రెస్ నాయకులు మానాల రవి,దోనే వెంకటేశ్వర్ రావు,మెట్ట నాగారాజు,మహేశ్ వినతిపత్రాలందజేశారు. ఇతర రాష్ట్రాల నుండి జీవనోపాధి కోసం వచ్చి స్థానిక ఓటర్లుగా నమోదు చేసుకున్న వారిని గుర్తించి ఎన్నికల నిబంధనల ప్రకారం తగు చర్యలు చేపట్టాలని కోరారు.

చేతికందెలా వేలాడుతున్న విద్యుత్ తీగలు

ప్రమాదాల బారినుంచి కాపాడాలని రైతు వేడుకోలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు నుండి రాంపూర్ రోడ్డుకు వెళ్లే దారి పక్కన కడారి కిష్టవ్వ, కడారి రాజయ్య వ్యవసాయ బావి దగ్గర చేతికందేలా విద్యుత్తు తీగలు వేలాడుతూ ప్రమాదానికి నిలయంగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం కాలంగా ఈ పరిస్థితి నెలకొంటున్నప్పటికి విద్యుత్ శాఖకు డీడీ కట్టి సంవత్సరం గడిచినా అనేకసార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. బావుల వద్దకు వెళ్లే రైతులు, కూలీలు, మేత మేసే పశువులు విద్యుత్ ప్రమాదానికి గురై చనిపోయే ప్రమాదం పొంచి ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పంది ంచి మధ్యలో స్తంభం వేసి ప్రమాదం నుండి కాపాడాలని వేడుకుంటున్నారు.

బీజేపీ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఖండించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

బీజేపీ ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఖండించాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా లోక్సభ, రాజ్యసభలో ఎంపీలు 146 మందిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సిద్దిపేట పాత బస్టాండు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లే కార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో బీజేపీ ఎంపీ ఇచ్చిన పాసులతో పార్లమెంటులోకి జొరబడి పొగ బాబు లేసి నిరసన తెలిపారన్నారు. పార్లమెంటు బయట కూడా నిరసన తెలిపారని గుర్తు చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని, పార్లమెంటు భవనానికి భద్రత లేదు. ఈ భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు ప్రశ్నించినందుకు రాజ్యసభలో, లోకసభలో 146 మంది ప్రతిపక్షాల ఎంపీలను సస్పెండ్ చేయడం సిగ్గు చేటన్నారు. సభ్యులను శీతాకాల సమావేశాల వరకు సస్పెండ్ చేస్తున్నట్టుగా స్పీకర్ ప్రకటించడం అన్యాయమన్నారు. ఎవరైతే పార్లమెంటులోకి పోవడానికి అనుమతి ఇచ్చి పాసులు ఇచ్చి పంపించారో వారిపై ఎలాంటి చర్యలు లేవన్నారు. నిరసనకారులకు పాసులు ఇచ్చిన ఎంపీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అతన్ని సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. పార్లమెంటు భద్రతకు ముప్పు కలిగించిన వ్యక్తిని వదిలిపెట్టి ప్రశ్నించిన ఎంపీలు 146 మందిని సస్పెండ్ చేయడాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. భద్రత, రాజ్యం, దేశభక్తి గురించి గొప్ప మాటలు మాట్లాడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీగానీ, హోం మినిస్టర్ అమిత్ షాగానీ నోరుమేదుపడం లేదన్నారు. బీజేపీ ఎంపీలు తప్పు చేస్తే తప్పు కాదని, వారి తప్పును తప్పని అన్నందుకు సస్పెండ్ చేస్తారా? ఇది ఎక్కడి ప్రజాస్వామ్యమా? ఇది నియంతృత్వం కాబట్టి దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వనపర్తిలో కూడా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, బండకింది అరుణ్ కుమార్, నాయకులు రెడ్డమైన అరవింద్, కొండం సంజీవ్ కుమార్, దాసరి సురేష్ దాసరి సురేష్ గుండె పవన్కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ



నవతెలంగాణ-కొమురవెల్లి

దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని కాంగ్రెస్ మండల నాయకులు మహదేవుని శ్రీనివాస్, వల్లాద్రి అంజిరెడ్డి, సనాది భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో మోడీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలను సస్పెండ్ చేయడం సిగ్గుచేటన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐనాపూర్ సర్పంచ్ రమణారెడ్డి, నాయకులు సార్ల లింగం, రాములు చారి, ఉప్పల వంశీ,లింగంపల్లి కనకరాజు, మేడికుంట శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీనివాస్, పోతుగంటి రవి, మల్లం బాలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన ఎన్ఎస్యుఐ రాష్ట్ర కోఆర్డినేటర్



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు ఎన్ఎస్యుఐ రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి రాజు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పాలనలో న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు బడేకొల్ రాకేష్ యాదవ్, నాయకులు మొగిలి రాకేష్, సంతోష్ పాల్గొన్నారు.

మూడింటిని తరలించి.. పదింటిని వదిలేసి

- చర్చనీయాశంగా మారిన ఇసుక అక్రమ రవాణదారులపై అధికారుల చర్యలు
- ప్రజాప్రతినిధులు సహకరించాలి: తహసీల్దార్



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని గాగీల్లపూర్ గ్రామంలోని మోయతుమ్మెద వాగు ఇసుకను కొన్ని ఏండ్లుగా అక్రమంగా రవాణా చేస్తున్నారు. విచ్చలవిడిగా నిల్వ చేసి ఇతర ప్రాంతాలకు తరలించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. మోయతుమ్మెద వాగు నుండి ఇసుకను పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం ఆర్ఐ సుహాసిని వాగు ప్రాంతాన్ని సందర్శించారు. వాగు పరిసర ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలించడానికి సిద్ధంగా ఉన్న వాహనాల్లో మూడింటిని ఆర్ఐ తహసీల్దార్ కార్యాలయానికి తరలించి పదింటిని వదిలేసి రావడంతో అక్రమ రవాణదారుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారుల అండ ఉండడంతోనే పదుల సంఖ్యలో ఉన్న వాహనాలను వదిలిపెట్టి వెళ్లారని పలువురు రవాణదారులు అవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ఇసుక రవాణదారులపై అధికారులు వివక్ష చూపుతున్నారని వాపోతున్నారు. అక్రమ ఇసుక వాహనాలను ఆర్ఐ కార్యాలయానికి తరలించిన కొద్ది సమయంలోనే మరికొందరు వాగు నుండి ట్రాక్టర్లలో యథావిధిగా ఇసుకను తరలించుకు వెళ్లడం అధికారులు నిర్వర్తిస్తున్న విధుల డొల్లతనానికి నిదర్శనంగా నిలుస్తోందని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. తహసీల్దార్ ఆదేశం మేరకు వాగులో అక్రమ ఇసుక రవాణ చేస్తున్న వాహనాలపై చర్యలు చేపట్టడానికి వెళ్లామని, రవాణదారులు తమ వాహనాలను తరలించుకుపోవడంతో పట్టుబడిన వాటిని తహసీల్కు తరలించామని ఆర్ఐ తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని జరిమానా విధించామని, అనుమతి లేకుండా వాగులో ప్రవేశించిన వాటిపై చట్టపరమైన చర్యలకు వేనుకాడబోమని తహసీల్దార్ తెలిపారు. మండలంలో ఇసుక అక్రమ రవాణాను కట్టడిచేయడానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శ్రీనివాసరామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు,క్విజ్, ఉపన్యాస కార్యక్రమం గణిత నమూనా ప్రదర్శనలు వంటి అంశాలు నిర్వహించారు. అనంతరం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గణిత ఉపాధ్యాయుడు సంభోజు శ్రీనివాస్ అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశానికి మండల విద్యాధికారి మొగుళ్ల నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రామానుజన్ జీవితం విద్యార్థులకు చాలా ఆదర్శప్రాయమన్నారు. గణితం నిత్యజీవితంలో చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ కార్తీక్ ,ఎస్ రామకృష్ణ, ఎండి జావిద రజిని, స్వర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి మండలం మంగోల్ గ్రామంలో హనుమాన్ దేవాలయ తొమ్మిదవ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ కిరణ్ కుమారాచారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు కనకయ్య, సాయిబాబా గౌడ్, వీరేశం, సంతోష్ , అనిల్ , కరుణాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

గణితాన్ని కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలి





నవతెలంగాణ-కొండపాక

మనకు నిత్యజీవితంలో ప్రతిరోజు గణితంతో ముడిపడి ఉన్నవని గణితం అంటే భయ పడకుండా సులభంగా ఇష్టంగా నేర్చుకోవాలని డీఈవో శ్రీనివాసరెడ్డి అన్నారు. కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ చిట్టి మాధురితో కలిసి శుక్రవారం గణిత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గణితమేలాను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి గణితమేల ల నిర్వహణతో గణితం అంటే భయం తొలగి ఆసక్తి పెంపొందుతుందన్నారు. విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అలాగే ప్రోత్సహించిన గణిత ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఖమ్మం పల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన గణిత మేళాను ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. శ్రీనివాస రామానుజన్ సులభ పద్ధతుల్లో ఎన్నో సూత్రాలను ఉపయోగ పూర్వకంగా నిరూపించాడన్నారు. విద్యార్థులు తయారుచేసిన గణిత అంశాలతో కూడిన నమూనాలను ఆయన పరిశీలించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక సర్పంచ్ చిట్టి మాధురి ఖమ్మం పల్లి ఎంపీటీసీ సభ్యులు యాదగిరి ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, విటల్ నాయక్ ఉపాధ్యాయులు, రామస్వామి, గున్నాల శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి ,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దుద్దెడ, కొండపాక జూనియర్ కళాశాలలో గణిత దినోత్సవాన్ని జరిపారు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. గణిత మేల నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయా పాఠశాలలో గణిత ఉపాధ్యాయులను సన్మానించారు.

విద్యుత్ సమస్యలపై నేడు ప్రజావాణి



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని విద్యుత్ సమస్యలపై మర్కుక్ మండలం ఎర్రవల్లి సబ్ స్టేషన్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు మర్కుక్ మండల విద్యుత్ ఏఈ సుధీర్ తెలిపారు. కార్యక్రమానికి విద్యుత్ ఉన్నత అధికారులు డిఈ, ఏడిలు హాజరై వుతారని చెప్పారు. మండలం ఆయా గ్రామాల రైతులు, గృహ వినియో గదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జంగపల్లిలో ఘనంగా గణిత దినోత్సవం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మనిషి దైనందిక జీవితంలో సమస్యల పరిష్కారానికి ఉపకరించేది గణిత శాస్త్రం అని జంగపల్లి ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సోమగారి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం అక్బర్ పేట భూంపల్లి మండలం జంగాపల్లి మరియు భూంపల్లి తో పాటు పలు గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస్ రామానుజన్ సేవలను కొనియాడారు. వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. పిల్లలు ప్రదర్శించిన కొన్ని గణిత నమూనాలు ఎంతో ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి నమూనాలు ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయులు సిద్ధి వెంకటేష్ , కొండం శ్రీకాంత్ రెడ్డి , నిమ్మ సాయిలు , గౌతమి తదితరులు పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం



నవతెలంగాణ-మద్దూరు

పార్లమెంటరీ, ప్రజాస్వామ్య విలువలని కాపాడుకోవాలని, దానికి భారత దేశ ప్రజలు సిద్ధం కావాలని, రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయలేని బీజేపీని ఓడించాలని ధూళ్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దల మహేందర్ కోరారు. ఏఐసీసీ పిలుపుమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో అప్రకటిత ప్రజా స్వామ్యం నడుస్తుందని, అందుకు కారణమే పార్లమెంటులో ఎంపీలను సస్పెండ్ చేయడమే నిదర్శనమని తెలిపారు. ప్రజాస్వామ్య పార్లమెంటరీ విధానానికి లోబడి పని చేయాలన్నారు. దానికి విరు ద్ధంగా మాట్లాడే స్వేచ్ఛను హరించి వేస్తున్నారన్నారు. పార్లమెంట్ భద్రత వైఫల్యాలపై స్పందించి, నిలదీసిన ఎంపీలను సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. దేశంలో మత చాందసవాద నియంతృత్వ ఏకపక్ష నిర్ణయాలను జరుగుతున్నాయని, మాట్లాడే మేధావు లను జైల్లో నిర్బంధిస్తూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాడే వారిని బిజెపి ప్రభుత్వం దండిస్తుందని తెలిపారు, సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించి ప్రజాస్వామ్య పాలనకు పునాది వేసే ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు, కార్యక్రమంలో గోనేపల్లి పరశురాములు, తుషా లపురం రాజు, చెన్నోజు బ్రహ్మ చారి, కోల సత్యయ, తూశాలపురం మని, నచగొని సురేష్, సాయి పోతుగంటి సిద్దులు, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ఇప్పల గూడెం గ్రామానికి చెందిన తెడ్డు సాయవ్వ (78) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్రెడ్డి శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి, ఉపసర్పంచి రాజు తదితరులున్నారు.

ఎస్ఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఒడ్డాటి దామోదర్ను శుక్రవారం పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ చేర్యాల పట్టణ సహాయ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు తాడెం రంజిత కృష్ణమూర్తి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజ



నవతెలంగాణ కొండపాక

కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శుక్రవారం రాహు కాల పూజ క్షేత్ర నిర్వాహకులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 6-30 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా విజయదుర్గా మాతకు విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం సంతాన మల్లికార్జున స్వామి వారి అభిషేకం నిర్వహించారు. ఉదయం పది గంటల నుండి ఒంటి గంట వరకు రాహుకాల పూజ శాస్త్రోక్తంగా జరిగింది.రాహుకేతు దోషనివారణ కోసం అష్టనాగపూజ నిర్వహించి కుజదోష నివారణకు సుబ్రహ్మణ్య స్వామి వారి అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

రైతులకు సేవలు అందించడమే ఎస్‌బీఐ లక్ష్యం



నవతెలంగాణ-కొండపాక


రైతులకు సేవలు అందించడమే తమ బ్యాంకు లక్ష్యమని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ రేణుక అన్నారు. కొండపాక మండలం మర్పడగ గ్రామంలో శుక్రవారం సిద్దిపేట ఎస్‌బీఐ ఏడీబీ ఆధ్వర్యంలో అన్నదాత దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ రేణుక మాట్లాడుతూ రైతులు రుణ సదుపాయం పొంది సకాలంలో చెల్లించినట్లయితే వెంటనే రుణ సదుపాయాన్ని ఎక్కువ మొత్తంలో పొందగలరని తెలిపారు. రైతులకు తమ బ్యాంక్ ద్వారా ట్రాక్టర్, హార్వెస్టర్, గేదెలు, గొర్రెలు పాడి పరిశ్రమరుణాలు పొందవచ్చని అదేవిధంగా మహిళా సంఘాలకు వారి ఆర్థిక అభివృద్ధి కోసం చిన్న చిన్న పరిశ్రమలకు రుణ సదుపాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ మాన్యా నాయక్, గ్రామ సర్పంచ్ సర్పంచ్ రజిత, ఎంపిటిసి పత్తి ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి పద్మతో పాటు బ్యాంకు సిబ్బంది రాజ్ కుమార్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న దాసర్లపల్లి

నవతెలంగాణ-ములుగు

దాసర్లపల్లి గ్రామానికి అనుసంధానంగా దాసర్లపల్లి తండా ఉంది. ఈ గ్రామం మండలంలో అన్ని గ్రామాల కంటే చిన్నది. ఈ గ్రామంలో వైకుంఠధామం, గ్రామపంచాయతీ భవనం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు డంపింగ్ యార్డ్, నర్సరీ, ఎస్టి కమ్యూనిటీ హాల్, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. దాసర్లపల్లి తండా గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు సిసి డ్రైన్స్ అండర్ సిసి డ్రైన్స్ ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామాన్ని ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. ఈ గ్రామాన్ని సర్పంచ్ మన్నె సత్యనారాయణ ఆధ్వర్యంలో అభివృద్ధి చేశారు. సర్పంచ్ మన్నె సత్యనారాయణ గ్రామంలో ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఎవరైనా చనిపోతే వారి దహన సంస్కారాలు దగ్గరుండి జరిపిస్తారు. ఆపదలో ఉన్నవారికి సహాయం







చేస్తున్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి ప్రతి రోజూ ఏదో కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఎంతో సుందరంగా ఉన్న గ్రామ పంచాయతీ భవనం రూ.30 లక్షలతో నిర్మించి గ్రామస్తుల మన్ననలు పొందారు. దాసర్లపల్లి తండాలో ఐదు సంవత్సరాలలో ఒక కోటి 50 లక్షల రూపాయల పనులు చేసి ప్రజల హృదయాలు గెలుచుకున్నారు. గ్రామ అభివృద్ధిలో సెక్రటరీ మాధవి పాత్ర ఎంతో ఉంది.

ఎన్నో పనులు



మా గ్రామంలో గ్రామపంచాయతీ భవనం, రోడ్లు సరిగా ఉండేవి కాదు. సత్యనారాయణ సర్పంచ్ అయిన తర్వాత గ్రామంలో సిసి రోడ్లు, నూతన గ్రామ పంచాయతీ భవనం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయించారు. గ్రామంలో ఆపద ఉన్న వారిని ఆదుకుంటున్నారు.

- మణి రమేష్



భద్రాచల ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచల దేవస్థానంలో ఈనెల 23న కన్నులపండువగా జరిగే ముక్కోటి ఏకాదశి ప్రత్యేక ఆహ్వాన పత్రికను శుక్రవారం వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షుడు బుక్క రమేష్‌కు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. భగవన్నామమే శాశ్వతం అన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస చార్యులు పాల్గొన్నారు.

రంగనాయక సాగర్‌పై రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రస్థాయి 8వ రోడ్డు రేస్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగనాయక సాగర్‌లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బండారుపల్లి శ్రీనివాసులు, వెంకట నరసయ్యలు తెలిపారు. ఈ నెల 23, 24 తేదీలలో అండర్ 23, అండర్ 18, అండర్ 16, అండర్ 14 విభాగాలలో పోటీలు ఉంటాయన్నారు. టైం ట్రావెల్, మాస్ ట్రాక్ విభాగాలలో బాలికలకు, బాలురులకు వేరువేరుగా పోటీలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సైక్లింగ్ పోటీలలో పాల్గొనడానికి క్రీడాకారులు వస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు వసతి, భోజనం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. క్రీడలను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు

నేడు ఉత్తర ద్వార దర్శనం



నవతెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని మోహినిపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం, పాత వెంకటేశ్వర దేవాలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. వైకుంఠ ద్వార దర్శనానికి మొత్తం ఐదు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. గాంధీ నుండి వెంకటేశ్వర దేవాలయం రోడ్డులో మూడు క్యూలైన్లు ఏర్పాటు చేయగా అందులో ఒకటి ధర్మ దర్శనం, రెండవది వంద రూపాయల టికెట్ దర్శనం, మూడవది డోనర్ దర్శనం లైను కేటాయించారు. అలాగే ఆలయం వెనుక వైపు గల వికాస తరంగిణి రోడ్లో ఒకటి వివిపి లైన్, మరొకటి స్థానిక వార్డు ప్రజలకు దర్శనం చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చర్చి కాంపౌండ్, హై స్కూల్ గ్రౌండ్, గర్ల్స్ హైస్కూలను భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటు చేశారు.

చేర్యాల మాజీ సర్పంచ్ అనారోగ్యంతో మృతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మాజీ సర్పంచ్ అవుశెర్ల ఆంజనేయులు(72) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆంజనేయులు మృతికి సంతాపం తెలిపారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనకు భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

పల్లవి ప్రశాంత్‌కు హరీశ్‌రావు బాసట

నవతెలంగాణ-గజ్వేల్

బిగ్‌బాస్ సీజన్-7 విన్నర్ పల్లవి ప్రశాంత్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి హరీశ్‌రావు ఫోన్లో పరామర్శించారు. మట్టి బిడ్డగా అంతదూరం వెళ్లిన ప్రశాంత్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. హరీశ్ రావు ఆదేశాలతో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కొల్గూర్ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి చంచల్గూడా జైలులో వాళ్ళ తల్లి తండ్రులతో కలిసి ప్రశాంత్‌ను, వారి సోదరుడు మహవీర్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు

క్రమశిక్షణ గల జీవితానికి పొదుపు అవసరం



నవతెలంగాణ-కొండపాక

క్రమశిక్షణతో కూడిన జీవితానికి భవిష్యత్తును తీర్చిదిద్దుకనేందుకు పొదుపే ఏకైక మార్గమని విధాతా పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ అన్నారు. కొండపాక మండలం మర్పడగ గ్రామంలో శుక్రవారం పొదుపు సంఘం సమావేశం అధ్యక్షులు ఊడెం తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజాబాహుళ్యంలో పొదుపును నిత్యజీవన విధానంగా చేయాలనే లక్ష్యంతో విధాతా పురుషుల పొదుపు సంఘం స్థాపించామన్నారు.సభ్యుల ఆర్థిక అవసరాలకోసం ప్రభుత్వంపైన బ్యాంకులపైన ఆధారపడకుండా పరస్పరం సహకరించుకోవాలనే లక్ష్యంతో సంఘం పురోగమిస్తోందన్నారు. దురదృష్టవశాత్తు సభ్యులు మరణిస్తే రుణభారం కుటుంబ సభ్యులపై పడకుండా చూసేందుకు అభయనిధి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. సభ్యులు పిండి అంజయ్య మరణించగా ఆయన భార్య బుచ్చమ్మకు,నాగరాజు మరణించగా ఆయన తల్లికి,దబ్బెట ఎల్లయ్య మరణించగా ఆయన భార్యకు అభయనిధి నుండి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మర్యాల రవీందర్ పర్యవేక్షకుడు టి.మల్లేశం పాలకవర్గ సభ్యులు సంజీవరెడ్డి, ఈశ్వర్, గఫూర్,కనకయ్య రాజయ్య పాల్గొన్నారు.

జీడీఆర్ హైస్కూల్‌లో ఘనంగా ఎలైట్ ఎక్స్‌పో వేడుకలు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ జీడీఆర్ హైస్కూల్‌లో శుక్రవారం ఎలైట్ ఎక్స్‌పో-2023 వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో పోలింగ్ పై అవగాహన కోసం నమూనా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు వివిధ కళాత్మక ప్రదర్శనలు, నృత్యం పాటలు ఆకట్టుకున్నాయి. జీడిఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ విజయలక్ష్మి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానం యొక్క పెంపుదల అనే అంశం తో ఎక్స్ పో 2023, నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం దాదాపు 23 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన జీడిఆర్ స్కూల్ కు విశేష ఆదరణ, తల్లిదండ్రులకు విద్యార్థులకు, పాఠశాల అధ్యాప బృందానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉత్తమ విద్య లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని, మునుముందు కూడా అందరి సహాయ సహకారాలతో జీడిఆర్ స్కూల్ అందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వల్లపురెడ్డి శిల్పారెడ్డి, మనోజ్ కుమార్, మాధవి రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, యజాజ్ అహ్మద్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు



బీసీహాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలి


- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

బీసీహాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ ప్రభుత్వ అధికారులను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ ను సందర్శించడం జరిగిందని, విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. శిథిలావస్థకు చేరుతున్న భవనంలో విద్యార్థులు ఉంటున్నారని, వెంటనే నూతన సొంత భవనం నిర్మించాలని, విద్యార్థులకు కనీసం బెడ్స్ లేవని, చదువుకోవడానికి స్టడీ మెటీరియల్స్ కావాలని, చలికాలం కావడంతో విద్యార్థులు చలికి వణుకుతూ చల్లటి నీటితో స్నానం చేయాల్సిన పరిస్థితి ఉందని, స్వెటర్ , మంకీ కాపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల మెస్ బిల్లు, కాస్మోటిక్ బిల్లులు రాలేదని, విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ కోసం టీచర్ ను హాస్టల్ లో ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం హాస్టల్లో నూతన కమిటీ వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు అభిరాం పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవద్దని ఆయన అన్నారు. అదేవిధంగా కుక్కల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కుక్కల బెడద మూలంగా చిన్నపిల్లలు పెద్దలు గాయాల గురవుతున్నారని గుర్తు చేశారు. మరికొన్ని అభివృద్ధి పనులకు మున్సిపల్ పరిధిలోని ఉన్నవాటికి ఆమోదం తెలిపినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్ విద్యాధర్, కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు, బాలమణి, వరలక్ష్మి అర్చన, శ్యామల, రజిత , కూరాకుల శ్రీనివాస్, విద్యా రాణి, రహీముద్దీన్, చందన, అత్తిలి శ్రీనివాస్, షాహినా, బాలేష్, ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి, దుంబాల లక్ష్మి, శిరీష, గోపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రాజు, విజయలక్ష్మి, ఉమర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాజరాజేశ్వర స్వామి దేవాలయ ద్వాదశి వార్షికోత్సవాలు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం బందారం గ్రామంలో వెలసిన రాజరాజేశ్వర స్వామి దేవాలయ ద్వాదశి వార్షికోత్సవాలకు ముస్తాబయింది. ఈనెల 23న శనివారం వార్షికో త్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు బేతి రాజు తెలిపారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం ఉదయం నుంచి గణపతి పూజ, పుణ్యాహవాచనము, అగ్ని ప్రతిష్ఠ, స్థాపిత దేవత మంత్ర హవనము, రుద్ర హవనము, అభిషేకము, మంత్రపుష్పము, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అలాగే పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవం సాయంత్రం ఊరే గింపు అనంతరం మహా అన్నదాన ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. వైదిక నిర్వహణ మనిదీప్ స్వామి నిర్వహిస్తారని తెలిపారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి పుస్తె మట్టెల అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల గ్రామం పేద కుటుంబానికి చెందిన అల్లిబిల్లి రాములు కూతురు రాజరాజేశ్వరి పెండ్లికి అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పెడతల సంధ్య-అమరెందర్ రెడ్డి రూ.15 వేలు విలువ గల పుస్తె మట్టెలను సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డికి ఇచ్చారు. వాటిని కమలా యపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ అందజేశారు. కార్యక్రమంలో వజ్రోజు శంకరాచారి, బొట్టు శంకర్ పాల్గొన్నారు.

నేడు హుస్నాబాద్‌లో మంత్రి పర్యటన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం హుస్నాబాద్‌లో పర్యటించనున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలంలో ఉదయం సుందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం భీమ దేవరపల్లి మండలంలో వంగర లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి కార్యక్రమానికి హాజరవుతారు. ఉదయం 11 గం.లకు హుస్నాబాద్ లోని లక్ష్మీ గార్డెన్స్ లో క్రిస్టమస్ వేడుకలలో పాల్గొంటారు.

ముక్కోటికి ముస్తాబైన దేవాలయాలు

నవతెలంగాణ-కొండపాక

ముక్కోటి ఏకాదశి పర్వదినం కోసం మండలంలోని వైష్ణవ దేవాలయాలు ముస్తాబయ్యాయి. కొండపాక ఆనంద నిలయంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వైకుంఠ ద్వార దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. 23న ఉదయం 5 గంటలకు ముక్కోటి ద్వార దర్శనంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఈనెల 14న గోదారంగ నాయకుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుకునూరు పల్లి రామాలయంలో వైకుంఠ ద్వార దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని సిరిసినగండ్ల, దుద్దెడ దేవాలయాల్లో వైకుంఠ ద్వార దర్శనం కోసం ఏర్పాట్లు చేశారు.

దేవాదాయ శాఖ మంత్రికి మల్లన్న కల్యాణ పత్రిక



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణ ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు శుక్రవారం ఆమె స్వగృహంలో ఆలయ ఈవో బాలాజీ శర్మ, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆధ్వర్యంలో అందజేశారు. జనవరి 7వ తేదీన మార్గశిర బహుళ ఏకాదశి ఆదివారం స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆలయ అర్చకులు పడిగన్న గారి ఆంజనేయులు, మల్లేశం, విజయ్ కుమార్, మహదేవుని భాస్కర్ తదితరులున్నారు

బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేత



నవతెలంగాణ-రాయపోల్

బడుగు బలహీనవర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎల్వోసీ అందజేయడం జరిగిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య అన్నారు. శుక్రవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో బాధితులకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎల్ఓసి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని తెలిపారు.నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతూ నిరంతరం వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తారన్నారు. రాయపోల్ మండలం రామారం గ్రామానికి చెందిన రెడ్డెబోయిన నవీన్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి 5 లక్షల రూపాయల ఎల్వోసీ పత్రం అందజేయడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురైెట్క ప్రాణాలను పోగొట్టుకోవద్దని గొప్ప ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు సీఎం సహాయనిధి పథకం ద్వారా వారిని ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. అలాగే ఇకముందు కూడా నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతోటి పేదలకు సీఎం సహాయనిధి కింద అనేకమందికి లబ్ధి చేకూరుతుందని నిరుపేదలకు అండగా నిలుస్తున్న అందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు దుర్గ ప్రసాద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట ప్రజలు విద్యుత్ బిల్లు ఎగవేతదారులుగా మాట్లాడడం సీఎంకు తగదు



నవతెలంగాణ - సిద్దిపేట

విద్యుత్ శ్వేతపత్రం విడుదలలో భాగంగా అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి సిద్దిపేట ప్రాంతంపై వివక్షపూరితంగా మాట్లాడారని, విద్యుత్ బకాయిలు వ్యవస్థవా, సంస్థలయా, ప్రజలయా వివరాలు చెప్పాలని, సిద్దిపేట విద్యుత్ బకాయిల్లో నంబర్ వన్ అని మాట్లాడడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్, లక్కరసు ప్రభాకర్ వర్మ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ ప్రాతినిధ్యం లేదనే అక్కసుతో మాట్లాడినట్టుగా ఉందన్నారు. ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు ఒక ప్రాంతంపై వివక్షపూరితంగా మాట్లాడడం భవిష్యత్తులో ఆయన నడవబోయే మార్గాన్ని సూచిస్తుందేమో అనిపిస్తుందన్నారు.